File Copy
Dept. of Information and Public Relation, Hyd. A. P.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 సంచిక 112 | హైదరాబాద్ | మంగళవారం | 1-5-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

101725

సహకార సంస్థల్లోవారికి కనీస వేతనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 30

సహకార సంస్థల్లో పనిచేసేవారికి కనీస వేతనాలు నిర్ణయించేందుకు ఒక సంఘాన్ని వేయాల్సిందిగా రాష్ట్ర కార్మిక సలహాసంఘం నేటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది. కంట్రాక్టు కూలీల వద్దతి రద్దుకై కూడా మరో సంఘాన్ని వేయాల్సిందిగా సూచించబడింది. మేజర్ మున్సిపాల్టీల నిబ్బంతికై జాయింట్ స్టాఫ్ కౌన్సిళ్ళ ఏర్పాటు. పొగాకు ఆకర్షకం పరిశ్రమల్లో ఆడ కార్మికుల పరిస్థితులపై పరిశీలన కూడా అభ్యర్థించబడ్డాయి. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

దక్షిణరొడీషియాపై తిరిగిజూన్‌లో సమితి చర్చ

న్యూయార్కు, ఏప్రిల్ 30: దక్షిణ రొడీషియా సమస్యపై యీ నెలలో లండనులో చర్చలు సాగించిన ఐక్యరాజ్యసమితి ఉపసంఘము ఆఫ్రికనీ వ్యవహారాన్ని జూన్‌లో జరిగే సమితి సమావేశంలో తిరిగి కొత్తగా చర్చించాలని సిఫారసు చేసింది. వలసరాజ్య వ్యవహారాల పరిశీలన కేర్పాటైన 17 రాజ్యాల సంఘానికి అధ్యక్షుడైన భారత ప్రతినిధి శ్రీ సి.ఎస్. ఝా యీ రొడీషియా ప్రత్యేకోప సంఘం (6 గురు సభ్యులు) అధ్యక్షుడు కూడా బ్రిటన్ తనవిధానాన్ని మార్చుకోకోతే ప్రజ సంఘర్షణలు చెలరేగు ప్రమాదం ఉన్నట్లుకూడా యీ ఉపసంఘము హెచ్చరించింది.

పొరుగురాష్ట్రాల పేచీలు తొలగించుకోకపోతే ఫలితం శూన్యం!

నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎగువసీలేరు ప్రాజెక్టుల్ని గూర్చి కేంద్రమంత్రి ఉపదేశం

మూడో ప్రణాళికా కాలంలో వీటివల్ల ప్రయోజనాలు చేకూరే అవకాశంలేదని ఎగనామం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఏప్రిల్ 28 వ తేదిన శ్రీశైలం జలవిద్యుత్పథకం నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించారు. (దిగువ చిత్రం) శ్రీ సంజీవరెడ్డి ఈకర్యటన సందర్భంగానే శ్రీశైలందేవాలయ పునరుద్ధరణ కృషిని కూడా తనిఖీ చేశారు.

గమనిక

నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం — మేడే - సందర్భముగా మా కార్యాలయానికి సెలవు. కావున రేపటిపత్రిక వెల్వడదు.

మేనేజర్
గోలకొండ పత్రిక

వాయవ్య జపాన్‌లో భూకంపం

ఒక స్త్రీ మృతి, 104 గురికి గాయాలు

టోకియో, ఏప్రిల్ 30

వాయవ్యజపాన్ ప్రాంతంలో ఈ ఉదయం సంభవించిన తీవ్ర భూకంప ప్రమాదాలలో ఒకరు మరణించారు. 104 గురు గాయపడినారు.

ఈ భూకంపం వలన మొత్తం 132 గృహాలు కూలిపోయి 666 మంది నిరాశ్రయులయ్యారు. ఒక గుడ్డు రైలు తప్పక్రిందులయింది. మూడు రైలు వంతెనలు భగ్నమయ్యాయి కూడా. ఒక అనుపత్రికతోనహా మూడు ప్రదేశాలలో అగ్నిప్రమాదాలు కూడా సంభవించాయి.

చనిపోయినామె ఒక స్త్రీ. పురుకావా నగరములో కూలుతున్న గోడ క్రిందపడి ఆమె మరణించింది.

ఉప్పెన వచ్చే సూచనలున్నట్లు కూడా హెచ్చరికలు చేయబడినాయి.

గుల్జారీలాల్ నందాతో బక్షీ గులాం భేటి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నిన్న న్యూఢిల్లీకి వచ్చారు. ఇచటికి రాగానే శ్రీ గుల్జారీలాల్ నందాతో కలిసి కాశ్మీర్ అభివృద్ధి ప్రణాళికను గూర్చి చర్చించారు. లోకసభావతి సర్దార్ హుకుంసింగ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను కూడా ఆయన కలిశారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కొరత తీర్చడానికి తాము ప్రయత్నిస్తున్నట్లు లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

నాగార్జునసాగర్, శ్రీశైలం జల విద్యుత్ పథకం. ఎగువ సీలేరు ప్రాజెక్టులు మూడో ప్రణాళికలో చేర్చబడినాయిగాని కృష్ణా-గోదావరీ నదీజలాల వివాదం వలన, ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ప్రభుత్వాల మధ్య సీలేరు ప్రాజెక్టు స్థలనిర్ణయపు పేచీ వలన వాటికవసరమయ్యే విదేశీద్రవ్యం మంజూరుకా లేదనీ ఏమైనా ఈ ప్రాజెకులవలన మూడవ ప్రణాళికాకాలంలో మూడుప్రయోజనాలు చేకూరే అవకాశం లేదనీ నేడు కేంద్ర నీటిపారుదలమంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం స్పష్టపరిచారు. ఈ ప్రాజెక్టులింకా అలస్యం కాకుండా ఉండాలంటే పేచీలు త్వరలోపరిష్కరించుకోడం అవసరమని ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరతను గురించి వివరిస్తూ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం రెండో ప్రణాళికలో విదేశీద్రవ్య లోపంవలన కొన్నిప్రాజెక్టులు నిర్మాణంకాకపోవడమే ఇందుకు కారణమని ఒప్పుకున్నారు. ఈ అభిప్రాయాన్నే ఇటీవలగా రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ.వి. సుబ్బారెడ్డి కూడా వెల్లడించిఉన్న విషయం పాఠకులు ఎరిగినదే.

కూలుగుడం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు అమెరికా మండి, కొత్తగూడెం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు బ్రపంచబ్యాంకు నుండి సహాయము పొందగలవను నమ్మకము తనకున్నదని నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం నేడు లోకసభలో తెలియ జేశారు. ఈ రెండు ప్రాజెక్టులు మూడవ ప్రణాళికలోనే చేపట్టబడునని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరతనుగూర్చి పరిశీలనదృష్టి వహిస్తూ కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి విమలాదేవి ప్రవేశపెట్టిన తీర్మానంపై శ్రీ హాఫీజ్ మహమ్మదు ఇబ్రాహీం ఒక ప్రకటనచేస్తూ మూడవ ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌కు 478 మెగావాట్లశక్తి అవసరమని, అంతవరకు 888 మెగావాట్లశక్తి నుత్పత్తిచేయుటకు యంత్రాలు సమకూర్చి అసలు ఉత్పాదన తక్కువ నేఉంటుందని, కొన్ని ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత గూడ ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి కొరత ఉండగలదను భయముందని తెలిపారు-

అవసరానికి తగినట్లు విద్యుచ్ఛక్తిని పొదుగు రాష్ట్రాలమండి లభింపజేయుటకు లేక అదనముగా ఉత్పాదకశక్తిని పెంచుటకు తనశాఖ పరిశీలించుచున్నదని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ మూడవ ప్రణాళికలో నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎగువ సీలేరు (రెండవ దశ) ప్రాజెక్టులు చేర్చబడినవి- కాని కృష్ణా, గోదావరి నదీజలాల వివాదంవల్ల మొదటి రెండు ప్రాజెక్టులకు అవసరమగు విదేశీ మారకద్రవ్యాన్ని లభింపజేయుటకు ఎట్టి నిర్ణయమూ చేయబడలేదు- ఎగువ సీలేరు రెండవదశకు స్థలనిర్ణయ విషయమై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలు ఒక అంగీకారానికి రాగానే విదేశీ మారక ద్రవ్యం ఏర్పాటు చేయబడును- ఏది యెలాగున్నా యీ మూడింటివల్ల మూడవ ప్రణాళికలో లాభిదేందేమీ యుండదు- ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా జరుగాలనే ఉద్దేశమున్నచో శీఘ్రంగా వివాదాలను పరిష్కరించుకోవాలని అందుకై అన్ని ప్రయత్నాలు జరుగుచున్నవని శ్రీ హాఫీజ్ మహమ్మదు ఇబ్రాహీం హామీ యిచ్చారు-

తుంగభద్ర జలవిద్యుత్పథకము ఒకటి, రెండవదశ (28 8 మె-వా) 1963-64 లో బెల్లూరు ధర్మల్ స్టేషన్ (80 మె-వా) 64 65 లో, ఎగువ సీలేరు మొదటిదశ (120 మె-వా) 65-66 లో, రామగుండం ధర్మల్ స్టేషన్ విస్తరణ (60 మె-వా) 64-65లో, కొత్తగూడెం ధర్మల్ స్టేషన్ (120 మె-వా) 65-66 లో ప్రారంభింపబడగలవని మంత్రి అభిప్రాయపడ్డారు-

విదేశీ మారక ద్రవ్యం కొరతవల్ల రెండవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాజెక్టులు పూర్తికానందున ప్రస్తుతం విద్యుచ్ఛక్తికొరత యేర్పడిందనిమంత్రి అంగీకరిస్తూ రెండవప్రణాళికపారంభంలోవిద్యుచ్ఛక్తి కొరత అంతగాలేదని అయినా తుంగభద్ర-నెల్లూరు జలవిద్యుత్ పథకం, ఎగువ సీలేరు మొదటిదశ పథకం రెండవ ప్రణాళికలో చేర్చబడినవని, 1959 లో పరిస్థితులను పునర్పరిశీలించి తుంగభద్ర - నెల్లూరు ప్రాజెక్టుకు ఆపాద ఋణం కేటాయించబడిందని చెప్పారు.

ఎగువ సీలేరు ప్రథమదశకు కేవలం సహాయం చేటాయిస్తే అంగీకరించలేదని అ తర్వాత కేంద్రం స్విస్ ఋణాన్ని లభింపజేయగలిగిందని, ప్రస్తుత పరిస్థితినిబట్టి యీ రెండు ప్రాజెక్టులకు అర్థక్లు యీయబడినవని, సీలేరు కవసరమగు 2-9 కోట్ల విదేశీ మారక ద్రవ్యానికిగాను 2 కోట్లు యింతవరకు లభింపజేయబడిందని, మిగతా మొత్తం స్విట్జర్లాండు యిచ్చు రెండవ ఋణం నుండి యేర్పాటు చేయబడునని మంత్రి అన్నారు-

శాసనసభాహక్కుల శిక్షాస్మృతి తయ్యారీ

సభాపతుల సమావేశానికి మెమోరాండం సమర్పించాలని ఎ. ఐ. ఎన్. ఇ. సి. నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 30

శాసన సభాహక్కులను గురించిన శిక్షాస్మృతి తయ్యారీకై పత్రికల అవసరాలను దృష్టిలోనున్నాన్ని వివరిస్తూ ఒక వివరణ పత్రాన్ని ఈసారిజరిగే సభాపతుల సమావేశానికి సమర్పించడానికి అఖిలభారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభ స్థాయీ సంఘ సమావేశంలో నిర్ణయించబడింది.

ఇండియా, పాకిస్తాన్ పత్రికాధర్మ స్మృతిని ఉల్లంఘిస్తూ పాకిస్తాన్‌లోపత్రికల ద్వారా వేదికల ద్వారా సాగుతున్న ప్రచారంగురించి ఏర్పడుతున్న ఇబ్బందుల్ని గురించి కేంద్రసమాచార మంత్రిని కలిసి విన్నవించడానికి కూడా మరోనిర్ణయం గైకొనబడింది. ఎ.ఐ.ఎన్.ఇ.సి. తరపున శ్రీయుతులు పి.కె. కట్టాచార్య, దుర్గాదాస్, అమలోక్ రాం, డి-ఆర్- మంకేకర్, సయ్యద్ జాఫర్ హుస్సేన్ సమ్మాని, కుమారి ముకుల్ ముఖర్జీలు కేంద్ర సమాచార మంత్రిని కలుస్తారు. స్వీకర్ల సమావేశానికి సమర్పించదలిచిన వివరణపత్రం తయారుచేయడానికి శ్రీ యుతులు దుర్గాదాస్, ప్రేం భాటియా, అమలోక్ రాం, డా॥ సచిన్ సేన్, ఎ.బి. జాయర్, కె.ఆర్. పట్టాభిరాం, రణవీర్ సింగ్‌లతో ఒకఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

పత్రికలకు ప్రభుత్వప్రకటనలు ఇవ్వడంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాన్ని గురించి ఆయా ప్రభుత్వాన్ని అందజేసిన లేఖలను స్థాయీ సంఘం పరిశీలించి వ్యాపారదృష్టితోకన్న రాజకీయ తదితర విదమణల దృష్టితో ప్రభుత్వప్రకటనల పంపిణీ ఉండరాదన్న అభిప్రాయము వ్యక్తము చేయబడింది. ప్రెస్ అక్రెడిటేషన్ విషయములో వివిధ రాష్ట్రాల నిబంధనల్ని స్థాయీ సంఘ సభ్యులు ప్రెస్ అక్రెడిటేషన్ కమిటీలకన్వీనర్లుపరిశీలించినఅనంతరం సంయుక్తంగా అనుసరించదగిన నిబంధనల్ని తయారుచేసి అన్ని రాష్ట్రాల ఆమోదానికి పంపాలని ఎ-ఐ-ఎన్-ఇ-సి- స్థాయీ సంఘం తలపోసింది.

ఆసియా పత్రికా సంపాదకులమహాసభను నిర్వహించాలని కూడా నిర్ణయించబడింది.

నగరంలో నిన్న నేడు సాగిన ఎ.ఐ.ఎన్.ఇ.సి. స్థాయీ సంఘ 96వ సమావేశం ముగిసిన అనంతరము వెల్వడిన ప్రకటన ప్రకారం యీ దిగువవారు సమావేశానికి హాజరైనట్లు తెలపబడింది:

శ్రీయుతులుదుర్గాదాస్ (ఐ.ఎన్.ఎస్ ఏ) ఢిల్లీ, డా॥ సచిన్ సేన్ (ఇండియన్ నేషన్-పాట్నా), డి. ఆర్. మంకేకర్ (ఇండియన్-ఎక్స్‌ప్రెస్ బొంబాయి), అమలోక్ రాం (టిబ్యూన్-అంబాలా), రణవీర్ సింగు (డైలీమిలాప్-ఢిల్లీ), వివేకానంద ముఖర్జీ(జాగంతర్-కలకత్తా), సయ్యద్ జాఫర్ హుస్సేన్ సమ్మాని (డైలీ సందేశ్-జమ్మూ), కుమారి ముకుల్ ముఖర్జీ (నిమెన్ ఆన్ది మార్చి-ఢిల్లీ), కె.ఆర్. పట్టాభిరాం (దక్కన్ క్రానికల్-హైదరాబాదు), యుద్ధవీర్ (డైలీమిలాప్-హైదరాబాద్), సి.సి. రౌట్ (మాతృభూమి-కటక్), అబిదలీఖాన్ (నియాసత్-హైదరాబాదు), రాజేంద్రగుప్త (జాగరణ్-ఝాన్సీ), టి. నారాయణ (జాగృతి-విజయవాడ), వి. నాగయ్య (కైదండోరా నెల్లూరు), డా॥ శంభుచరణ్ పాల్ (హూగాపబ్లా-హౌరా), వేదగుప్త (ఇన్సాఫ్-జమ్మూ), గోపాల్ శ్రీవాస్తవ (న్యూస్ ఫీచర్స్ ఆఫ్ ఇండియా-లక్నో), నాకర్ ముఖర్జీ(డైలీ అభోవత్-కలకత్తా), బ్లాన్ చంద్ వర్మ (ఆర్యవీర్- హైదరాబాదు; నియాసత్ ఎడిటర్ సూచనలు

నేటి మధ్యాహ్నం వార్తాపత్రికా సంపాదకులకు రిట్జుహోటల్ లోవిందు జరిగిన సందర్భంగా స్థానిక నియాసత్

(చివరిపేజీ చూడుడు)

కమ్యూనిస్టు దేశాల ప్రవర్తన సందేహాస్పదంగానే ఉంటున్నది

సహజీవనానికి సిద్ధమౌతూకూడా మనజాగ్రత్తల్లో మనముండాలని 'సెంటో'కు మాక్మిలన్ సందేశం

లండన్, ఏప్రిల్ 30

సహజీవన సహకారాల్ని ఎంతగాకోరుతున్నప్పటికీ కమ్యూనిస్టు దేశాల ప్రవర్తన సందేహాలను దూరం చేయడం లేదు కాబట్టి రాజీ దృక్పథం మనంచూపుతూకూడా దురాక్రమణలను విధ్వంసాన్ని ఎదుర్కోడానికయి అప్రమత్తులమై ఉండాలని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ సెంటో మంత్రిమండలి సమావేశాన్ని హెచ్చరించారు.

స్వేచ్ఛా ప్రపంచ పరిరక్షణకు సెంటో గుర్తుతరపాత్రనిర్వహించాల్సి వుందని ఆతనన్నాడు.

సెంటో మంత్రిమండలి 10వ సమావేశం నేడు ప్రారంభ మయినప్పుడు మాక్మిలన్ సందేశం చదువబడింది. సెంటో సభ్యరాజ్యాలు ఇరాన్ పాకిస్తాన్, టర్కీ, బ్రిటన్‌లు అమెరికా సభ్యదేశం కాకపోయినా సెంటోను పూర్తిగా బలపరుస్తున్న దేశం.

సమావేశములో ప్రసంగిస్తూ బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డుహోం కమ్యూనిస్టు సామ్రాజ్య విస్తరణ శాంతి ఏమీ తగ్గుముఖంలో ఉన్నట్లు తోచడం లేదన్నాడు. యుద్ధం సంభవించే తప్పనిసరి పరిస్థితులలో తప్ప కమ్యూనిస్టులతో సహజీవనానికయి మన ప్రయత్నాలు మనం సాగించాల్సిందేనని కూడా ఆతడన్నాడు. కమ్యూనిస్టులదేశాలతో యుద్ధం సంభవించడం జరిగేపని కాదని కూడా ఆతడు భావించాడు-

సమావేశానికి పరిశీలకుడుగా హాజరవుతున్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ అమెరికా బ్రిటన్‌లు కలిసి సాగించే అణ్వస్త్ర ప్రయోగాలు స్వేచ్ఛా ప్రపంచ సంయుక్త భద్రతాలక్ష్యాల కనుగుణమయినవే నన్నాడు.

సెంటో తర్వాతి సమావేశాలన్నీ రహస్యంగా జరుగుతాయి-

కాల్ అటెన్షన్ తీర్మానాలు

మంత్రులకు స్పీకర్ సలహా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

ప్రభుత్వదృష్టికి తెస్తూ ఏవైనా తీర్మానాలు ప్రతిపాదింపబడిన తర్వాత మంత్రులు ఆ అంశాలపై ఒకటి రెండు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం మంచిదని నేడు లోకసభలో స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ సలహా ఇచ్చారు.

కాయిదా తీర్మానాలకు బదులు కాల్ అటెన్షన్ ప్రతిపాదనల చేయడము జాగుంటుందని స్పీకర్ సభ్యులకు సూచించారు.

చెరకుపంట వృధాగా పోనివ్వబడదు

కేంద్ర ఆహార మంత్రి ఎస్. కె. పాటిల్ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

ఇప్పటి చెరకు పంటసాంతం పంచదార ఉత్పత్తికై ఉపయోగించబడుతుందని ఈ చెరకు ఎండిపోనివ్వబడదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో హామీ ఇచ్చారు.

డి. డి. పూరిచేసిన ప్రశ్నకు శ్రీ పాటిల్ సమాధానమిస్తూ ఏ రాష్ట్రంలోనైనావారే చేలపైగల చెరకుపంట వృధాగా పోనివ్వబడదని అన్నారు.

తొలుత మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ఆహారశాఖ ఉపమంత్రి ఎ. ఎమ్. థామస్ ఈ సంవత్సరం మార్చి 31 వ తేదివరకు 56 8 కోట్ల మణుగుల చెరకు వివిధ ఫ్యాక్టరీలలో పంచదార ఉత్పత్తికై వాడబడిందని చెప్పారు.

మరో ప్రశ్నకు శ్రీ థామస్ సమాధానమిస్తూ బిహార్, ఉత్తరప్రదేశ్‌లోతప్ప అన్ని రాష్ట్రాలలోను దక్షిణ భారతంలోను మిగులు చెరకు ప్రశ్నే ఏర్పడబోదని బిహార్ ప్రభుత్వం లాభం మరియు నష్టంలేని ప్రాతిపదికపై చెరకును పండించడానికి ఒక స్కీమును సిద్ధం చేస్తున్నదనియు, ప్రభుత్వంచెరకుసెస్సును వాపస్ ఇవ్వడానికి ఆలోచిస్తున్నదనీ ఈ విధంగా మిగులు చెరకును అరికట్టడానికి తోడ్పడగలదని తెలిపారు.

డా॥ ఎన్‌క్రుమాకు లెనిన్ శాంతి బహుమానం

మాస్కో, ఏప్రిల్ 30

ఘానా అధ్యక్షుడు డా॥ క్వమేన్ క్రుమాకు 1961 లెనిన్ శాంతి బహుమానం ఇవ్వబడినట్లు టాస్ సంస్థ ప్రకటించింది. లెనిన్ శాంతి బహుమతులు యీ దిగువవారికి కూడా ప్రకటించబడ్డాయి:

పాబ్‌లోపికాసో, హంగేరియన్ రచయిత అధ్యక్షుడు ఇస్ట్వాన్ డోబి, పాకిస్తాన్ కవి ఫైజ్ అహ్మదుఫైజ్, చిలీకి చెందిన ఓల్గా పాల్ లేడి ఎస్సినోసా.

టెలిగ్రాఫిక్ మార్పిళ్లపై స్టాంపుడ్యూటీ రద్దు

పాంబన్, ఏప్రిల్ 30

డబ్బును టెలిగ్రామ్ ద్వారా పంపుకోవడంపై వసూలు చేయబడే స్టాంపు డ్యూటీని రద్దుచేస్తూ గోవా ప్రభుత్వంఉత్తర్వు జారీచేసింది. ఈటెలిగ్రాఫిక్ మార్పిళ్లపై పూర్వపోర్చుగీసు ప్రభుత్వం వాల్గాతాం చొప్పునస్టాంపు డ్యూటీ విధించింది

డిగాల్‌ని హత్యచేయుటకు ఓ.ఏ.ఎస్. కుట్ర

20 మందిని ప్రత్యేక ఉత్తర్వులతో ఫ్రాన్సుకు పంపినట్లు వార్త

లండన్, ఏప్రిల్ 30

రహస్య సైనిక సంస్థ (ఓ.ఏ.ఎస్.) సభ్యులు ప్రెసిడెంటు డిగాల్‌ని హత్యచేయుటకు ఉత్తర్వులనుపొంది అల్జీరియా నుండి ఫ్రాన్సులోకి ప్రవేశించారని ప్యారిస్ నుండి అందినసందేశాన్ని డెయిలీ మిర్రర్ పత్రిక శీర్షికలో ప్రచురించింది.

డిగాల్ (71)ని హత్యచేయు యత్నములో తమకుప్రాణభయమున్నా వెనకాడ గూడదని ఓ-ఏ-ఎస్- సైనికులను ఆదేశించుటజరిగిందట.

రహస్య సైనిక సంస్థ సైనికులు 20 మంది ఆయుధాలతోసహా రెండుజట్టులుగా విడిపోయి 10 రోజుల క్రితము ఒకరి తర్వాత నొకరు ఫ్రాన్సులోకి ప్రవేశించారని డెయిలీ మిర్రర్ వెల్లడించింది.

దేవాదాయ, ధర్మాదాయ

జాతీయపొదుపు ఉద్యమం మంత్రిజాతీయ పొదుపుఉద్యమ సలహాసంఘములో నియమించడానికి ప్రభుత్వము నిర్ణయించింది. పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కె.ఎన్. అనంత రామన్ (ఐ-సి-యస్) కూడా ఆ సంఘములో సభ్యుడుగా నామినేట్ అయ్యారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి లేక్ వ్యూ అతిథి గృహంనుండి తన బసను అధికారభవనం గ్రీన్ ల్యాండ్స్‌కు మే 29న మార్చారు.

గోవా ఉత్పత్తులు

కనీస ధరల నిర్ణయం

పాంబన్, ఏప్రిల్ 30

గోవా ఉత్పత్తుల ఎగుమతికై కనీస ధరలను గోవా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగా ఉత్పత్తిదారులకి సరసధర గిట్టుబాటయ్యేలా చేయడమే గోవా ప్రభుత్వ లక్ష్యమై ఉన్నది. తమధ్య గోవా పరిభుత్వం చేసిన ఉత్తర్వు ననుసరించి మిగతా భారత దేశంలో ఏ ప్రాంతానికైనా గోవా ఉత్పత్తుల స్వేచ్ఛగా ఎగుమతి చేయవచ్చు. మొత్తం భారత దేశంలో ప్రఖ్యాతివహించిన గోవా మామిడి పండ్లు వంద ఇప్పుడు పది రూపాయలకు లభిస్తవి- అవాస ధర నూటికి ముప్పది రూపాయలుగా నిర్ణయించబడింది. ఇదేవిధంగా ఇనుపరాయి ధర నిర్ణయింపబడింది,

సికింద్రాబాద్‌లోని ఆదెయ్య స్మారక ఉన్నత పాఠశాల వ్యవహారాల నిర్వహణకు అడ్వొకేటు శ్రీ కె- రాంగోపాల్‌ను రిసీవర్‌గా హైదరాబాదు ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి శ్రీ ఎస్- ఓబులరెడ్డి నియమించారు.

పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికలో స్వతంత్రుని గెలుపు

బర్హంపూర్, ఏప్రిల్ 30

రాణీనగర్ నియోజక వర్గం నుండి పశ్చిమ బెంగాల్ శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో వామపక్షాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి నవాబ్ జనీమిర్జా కాంగ్రెసు ప్రత్యర్థి అబ్దుల్ సత్తార్‌ను ఓడించాడు. ముర్షీదాబాద్ పార్లమెంటు స్థానానికి కూడా ఎన్నికైన సయ్యద్ బద్రుద్దూజా (వ్య) తన అసెంబ్లీసీటుకు రాజీనామా ఇచ్చినందున యీఉప ఎన్నిక జరిగింది.

Pay-day is Savings day
PURCHASE Concession Coupons
FROM ANY BRANCH OF
FASHIONS ELECTRIC DRY-CLEANERS
and Save 20%

ముఖ్యమంత్రికి పౌరసన్మానం

కర్నూలు మున్సిపాలిటీచే

కర్నూలు, ఏప్రిల్ 30

కర్నూలుజిల్లా పరిషత్తు గత శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి అందజేసిన స్వాగతపత్రానికి సమాధానము చెబుతూ ప్రతి గ్రామానికి మంచి నీటి సరఫరా సౌకర్యం పనులకోడ్డు పరిశీలించటమే జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు లక్ష్యంగా పెట్టుకోవాలని హితవు చెప్పారు. ఈ కనీస సౌకర్యాలను మనము కల్పించకపోతే సామ్యవాద వ్యవస్థను గురించి మనం చెప్పేమాటలను గ్రామస్థులు అర్థం చేసుకోలే స్థితిలో వుంటాడన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి ఎం.ఎల్.సి. ముఖ్యమంత్రికి పరిషత్తు తరపున స్వాగతపత్రం సమర్పించారు. తత్పూర్వ కర్నూలు మున్సిపాలిటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి పౌరసన్మానము చేసింది

మున్సిపల్ చైర్మన్ శ్రీ మహబూబ్ అలీఖాన్ శ్రీ సంజీవరెడ్డి స్వాగతం చెప్పారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ మీర్ నజీర్ అహ్మద్ ముఖ్యమంత్రికి మున్సిపాలిటీ తరఫున అందచేసిన పౌరసన్మానపత్రంలో కర్నూలు నగరానికి మంచి నీటిసరఫరా సమగ్ర పథకం, మురుగు నీటిపారుదల పథకం మంజూరు చేయవలసిందని అభ్యర్థించారు.

సుప్రీమ్ సోవియట్ కొత్త న్యాయస్థానం యెన్నిక

మాస్కో, ఏప్రిల్ 30

సోవియటు దేశ సుప్రీమ్ సోవియటు (అరవపక్ష) సోవియటు దేశ సుప్రీం సోవియటు న్యాయస్థానాన్ని యెన్నుకొన్నది. అలెగ్జాండర్ గోర్కిన్ సుప్రీంకోర్టు అధ్యక్షుడుగానూ, వానిలీకుబోన్, లెవ్ స్మిర్నోవులు ఉపాధ్యక్షులుగానూ యెన్నుకొనబడ్డారు.

సుప్రీంకోర్టుకు 18మంది జూరీ, 45 పీపుల్ ఎసెసర్లూ ఎన్నుకొనబడ్డారు.

తంతి తపాలా శాఖ

కృష్ణా పశ్చిమ గోదావరి ఖమ్మం జిల్లాలు కలుపుకొని విజయవాడ టెలిగ్రాఫ్స్ ఇంజనీరింగ్ డివిజనులో 1962-63 సంవత్సరంలో తంతి తపాలా భవనముల కొఱకు రు. 5000/- ఖరీదు వరకు కొద్ది పాటి పనులు, వార్షిక రిపేర్లు కొఱకు రాష్ట్ర పి డబ్ల్యు. డి. లేక సెంట్రల్ పి డబ్ల్యు. డి. లేక ఎమ్ ఇ. ఎస్. లేక హైవేస్ లేక రైల్వేశాఖలలో అనుభవంపొందిన కంటాక్టర్ల మంది శాఖాధ్యక్షుని తరఫున సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్ ఫారములు, ఇతర కంట్రాక్టు డాక్యుమెంట్లు డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్ విజయవాడ నుండి 29-5-1962 మధ్యాహ్నం 3-0 గం॥ వరకు ఫారంకు రు. 2/- చొప్పిగంతగా శాఖ లేక మఱియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. టెండర్లు 29-5-1962 మధ్యాహ్నం 12-0 గం॥ వరకు స్వీకరించబడి అదే రోజు పా॥ 4-0 గం॥ తెరువబడును.

DA- 2194 (1)/62

అమ్మకం ప్రకటన

దక్షిణ చాంద్రా డివిజన్ ఆళ్ళపల్లి ఫారెస్టు గ్రామంవద్ద మల్లాపల్లి డిపోలోని టింబర్ లాట్లు యీ డిపో వద్ద 30-5-1962 ఉ॥ 8-0 గం॥ ప్రారంభించి బహిరంగ వేలంలో అమ్మబడును.

ఉద్దేశము గల కొనుగోలుదార్లు ఇతర వివరముల కొఱకు రేంజి ఆఫీసర్ ఆళ్ళపల్లి వద్ద గల పిర్కిలి రేంజి లేక డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, దక్షిణ చాంద్రా డివిజన్ వారితో సంప్రదించవలెను.

(ఏ. జి. ఓక)

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
దక్షిణచాంద్రా డివిజన్.

జియొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

ఆఫీసర్-ఇన్-చార్జి, జియొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సదరన్ రీజనల్ ఆఫీసు, సైఫాబాద్, హైద్రాబాద్-4 (ఆ. పి.) వారు కెమికల్ లేబొరేటరీ పరికరాల్ సప్లయికొఱకు 21-6-1962 వరకు సీల్డుటెండర్లుకోరుచున్నారు అంచనా ఖరీదు రు. 13,770/- టెండరు ఫారం ఖరీదు రు. 5/- ఇతర వివరములకు 28-4-1962 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA-799(18)/62

శుభకృత్ సం॥ చైత్ర బ॥ ద్వాదశి రా 7-21 పూ భా ఉ 6-15
ఉ భా రా 3-55
వ వ 2-55 మొ: 4-22 వరకు
(శాలివాహన శకము: 11-2-1884
1-5-1962 మంగళవారము

శుభకృత్ సం॥ చైత్ర బ॥ ప్రథమోదశి సా 4-9 రేవతి రా 1-30
వ వ 2-48 మొ: 4-9 వరకు
(శాలివాహన శకము: 12-2-1884)
2-5-1962 బుధవారము

"ధర్మారాముఁడు సంతత ధర్మ సఖుఁడు సైయసంగ తానిష్ట మతిన్ నిర్మలుఁడగు వానికి నిష్కర్మశ్వానందసిద్ధికలుగు మనీంద్రా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1 మే 1962

మంగళ వారము

రామరేడుల కలతలు

— —

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి ఢిల్లీ సమావేశం విపరీతాలు ప్రతికలలో ప్రకటిత మగుచున్నవి. గడచిన సాధారణ యెన్నికలలో వివిధ రాష్ట్రాలయందు కమ్యూనిస్టులు అనుసరించినవిధానాలు, రకరకాల వర్గాలతో కమ్యూనిస్టులు కుదుర్చుకొన్న యెన్నికల ఒప్పందాలను గురించి జాతీయ మండలి ఢిల్లీ సమావేశంలో తీవ్రమైన చర్చలు జరిగినట్లు తెలియుచున్నది. ఈ చర్చలలో కమ్యూనిస్టు పార్టీలోని ఒక వర్గము మరొక వర్గముపై, ఒకముఖాన మరియొక ముఖాపై దుమ్మెత్తి పోసుకోవడము శిఖరాల నందుకొన్నట్లు గూడ ప్రతికావార్తలు తెలుపుచున్నవి. ఇట్టి పరిస్థితిలో మూడవ సాధారణయెన్నికలలో పార్టీస్థానాన్ని గురించికాని, ప్రతీపక్షులతో పార్టీ ఒప్పందాలను-గురించిగాని యెట్టి తీర్మానాలను జాతీయ మండలి రూపొందించలేకపోయినది. జాతీయ మండలి చర్చలలో బయటపడిన కుళ్ళును మింగలేక బయటికి కక్కనూ లేక సంకట పడుచున్న కమ్యూనిస్టు పార్టీ స్థితినిగూర్చి పరిశీలకులు భిన్న భిన్న వ్యాఖ్యానాలను చేయుచున్నారు.

మూడవ సాధారణ యెన్నికలలో కమ్యూనిస్టు పార్టీ మద్రాసు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయినది; నేలనుకరచుకొనేటట్లుగా జారిపడినది. పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని యేర్పాటు చేయగలమని ప్రగల్భాలు పలికిన శామరేడులకు శృంగభంగము జరిగి ఆశలు అడియాసలైనవి; బెంగాలులో కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకొన్నది. ఇక ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మట్టుకు కమ్యూనిస్టుపార్టీ సంఖ్యాబలము పది పదిహేను సీట్లు పెరిగినది. అయితే యిది ఆరోగ్యకరమైన బలుపు కాదనే సంగతి జనులందరికీ తెలుసు. ఇది రోగపుబలుపనే వాస్తవాన్ని శామరేడులు గూడ గ్రహించినట్లు జాతీయ మండలి సమావేశపు చర్చా వివరాలు బయటపెట్టు చున్నవి. కార్మిక కర్షకలోకపు కల్యాణానికి కంకణము ధరించినామని గాత్రింబగళ్ళు కంఠశోషగా కేకలువేసే కమ్యూనిస్టులు గడచిన యెన్నికలలో స్వతంత్ర పార్టీ వంటి అభివృద్ధి నిరోధక ప్రతీపశక్తితో, ప్రజలను పీడించి పిప్పిచేసిన జమీందారులు, భూస్వాములు, ప్యూడలిస్టులతో, జీవితంలో యేకోణమునగూడ అభ్యుదయ భావాలులేని అనామకులతో అపవిత్రమైన యెన్నికల కలయికలు చేసుకొని అపహాస్యము పాలయిన సంగతి తెలుగు ప్రజలకు బాగుగా తెలియును. ఇప్పుడుజాతీయమండలి సమావేశంలో కూర్చొని ఆ ధనికామరేడులు యిట్టి అవినీతికరమైన బాంధవ్యాలలో యిరుక్కొన్నందుకు చెంపలు వేసుకొంటున్నట్లు తెలియుచున్నది.

కమ్యూనిస్టులు తప్పటడుగులు వేసినది ఒక్క మనరాష్ట్రములోనే కాదు. జాతీయ ముగానే కమ్యూనిస్టుపార్టీ అధికారదాహంతో అడుసులో కాలు వేసినది. పంజాబ్‌లో దేశసమైక్యతకు విఘాతము కలిగించుచున్న అకాలీలతో, మద్రాసులో భారత జాతీయతకు చీడపురుగులుగా తయారయిన ద్రవిడ మున్నేత్త కజగం వారితో, కాంగ్రెసుకు వ్యతిరేకముగా యెక్కడ యెవరితో వీలయితే వారితో కమ్యూనిస్టు పార్టీ చేతులు కలిపి జాతీయ సమైక్యతను వెన్నుపోటు పొడిచినది. తమ సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చుకొని కాంగ్రెసుకు వ్యతిరేకముగ యేన బంధమునైనా కల్పించుకోవడానికి కమ్యూనిస్టులు సిద్ధమయినారు.

తప్పుడువిధానాలు, తప్పుడు కార్యక్రమాలుఅనుసరించుటలో గూడ కమ్యూనిస్టు పార్టీలో అందరు ఒక్క త్రాటిపై లేరు. కొందరుశామరేడులు మాస్కో మానస పుత్రులయితే మరికొందరు శామరేడులు పెకింగ్ భక్తులు. కొందరుశామరేడులకు మాస్కో చెప్పిందే వేదమయితే మరికొందరు శామరేడులకు మావో చెప్పిందే వేదం. మాస్కో, పెకింగుల మధ్య త్రిశంకు స్వర్గంలో భారత కమ్యూనిస్టులు దిక్కు తెలియకుండా పడియున్నారు. అతివాదులు, మితవాదులు, మధ్యేమార్గస్థులతో కమ్యూనిస్టు పార్టీ చీలిపోయి యున్నది. ఈ వర్గాలను, ముఠాలను సంతృప్తిపరచుకొనుటకుయిప్పుడు కేంద్ర కమిటీలో పదవులను గూడ యెక్కువ చేసుకొనవలసి వచ్చినది. కమ్యూనిస్టుపార్టీ యితరులకు శ్రీరంగనీతులు చెప్పుటకు ముందు తన అధికారదాహాన్ని, పదవీ ప్రలోభమును, జాతీయ వ్యతిరేకమైన పోకడలను సరిదిద్దుకొని మెలగుట మంచిది.

— —

న్యూయార్క్‌కు మీనన్ రాక

భద్రతా మండలిలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడానికై

న్యూయార్కు, ఏప్రిల్ 30

భారత రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ భద్రతా మండలిలో కాశ్మీర్ పైచర్చ సందర్భంగా తమ దేశ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించేందుకయి నిన్న యిక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ఏమీచెప్పడానికి నిరాకరించారు తాము చెప్పదలచినదంతా భద్రతా మండలిముందేచెప్పుతామన్నారుకృష్ణమీనన్ 40 నిముషాలు ఇక్కడికి ఆలస్యంగా వచ్చారు. విమానం దిగడానికి క్లియరెన్సుదొరకక కృష్ణమీనన్ విమానం కొంతసేపు ఆకాశంలో విహరించవలసి వచ్చింది. యునైటెడు స్టేట్సులోని భారత రాయబారిని ఎస్. ధూ ఇండియన్ కాన్సల్ జనరల్ ఎన్ కె రాయ్‌మీనన్ స్వంతవైద్యుడు విమానాశ్రయంలో వీరికి స్వాగతం చెప్పారు.

ప్రభుత్వం-పత్రికల మధ్య సాన్నిహిత్యం

ప్రజాసహకార సాధనకై పెరుగాలని కేంద్ర హోంమంత్రి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

ప్రెస్ మరియు ప్రభుత్వం మధ్య సన్నిహితత్వం పెరగాలని ప్రభుత్వ విధానాలు మరియు కార్యక్రమ ప్రచారానికి సంబంధించిన రహస్యాల అధికార్లు దాచి ఉంచరాదని హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి నిన్న సలహా ఇచ్చారు.

ఢిల్లీ జర్నలిస్టుల సంఘ 18వవార్షిక సమావేశాన్ని పారంభిస్తూ శ్రీశాస్త్రి ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర అతి ప్రధానమైనదని వీరి ద్వారానే ప్రభుత్వం ప్రజా సహకారాన్ని సాధించ గలుగుతుందని చెప్పారు. ఈ సందర్భంలో ప్రసంగించిన కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డాక్టర్ బి గోపాలరెడ్డి భాషా పత్రికల అభివృద్ధి పరచవలసిన అవశ్యకత ఉన్నదన్నారు. వార్తలను సంఘటనలను రిపోర్టు చేసేప్పుడు పత్రికా రచయితలు నిష్పాక్షికంగా వ్యవహరించాలన్నారు.

సి. రాఘవన్ తమ అధ్యక్ష ప్రసంగంలో పత్రికా రచయితలకై రెండవ వేజ్‌బోర్డునునియమించాలనికోరారు వర్కింగ్ జర్నలిస్టుల చట్టానికి గ్రాట్యుటీ విషయమై త్వరలో సవరణను తీసుకోవాలని ప్రెస్ కమిషన్ సిఫారసుచేసిన విధంగా ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పరచాలని గొలుసు పత్రికలు పత్రికలలో గుత్తయాజమాన్యము గూర్చి విచారించడానికి రెండవప్రెస్ కమిషన్‌ను వేయాలని కోరారు

— —

హుగ్లీనదిలో పడవ ప్రమాదం

12 మంది ప్రయాణీకుల దుర్మరణం

కలకత్తా, ఏప్రిల్ 30

ఖార్గా నుండి పేంపూర్‌కు హుగ్లీ నదిలో పన్నెండుమంది వెళ్ళుతుండగా వారు ప్రయాణిస్తున్నబోటు మహేశ్ వద్ద మధ్యనదిలో మునిగిపోయి ఈ పన్నెండుమంది ఏమైందీ తెలియరాలేదు. మహేశ్ సేంపూర్‌కు మైలున్నర దూరంలోనే ఉన్నది.

గతరాత్రి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు అందిన సమాచారాన్ని అనుసరించి ఈ బోటు ఆ నదిలో వెళ్ళుతున్న మరో లాంచీ గ్రుద్దుకొని తలక్రిందులైందని దీనిలో ప్రయాణీకులు 14 మందికాళ బోటును నడిపేవారు ఇద్దరుండిరని తెలుస్తున్నది. ఇద్దరు ప్రయాణీకులు బోటును నడిపే ఇద్దరు ఈదుకుంటూ ఒడ్డుకు వచ్చారట. రాత్రి 9 గంటల తర్వాత ఈ ప్రమాదం జరిగింది అందువల్ల ప్రయాణీకుల రక్షణకై ఎట్టి చర్యతీసుకోవడం గూడా సాధ్యంకాలేదు.

.....

సమాధినుండి వెలికి తీయబడిన కళేబరం

నారాయణగూడా క్రైస్తవ శ్మశానవాటికలో

హైదరాబాదు, ఏప్రిల్ 30

నారాయణగూడా క్రైస్తవ శ్మశాన స్థలములో పాతిపెట్టబడిన పి ఎస్. బెంజిమన్ అను నాతని శవాన్ని నిన్న పోలీసులు సమాధి నుండి వెలికితీసి పోస్టుమార్టానికు పంపించారు- బెంజిమన్ విశాఖపట్నం వద్ద విలేజి లెవల్ వర్కరుగా ఉండేవారు- గత మంగళవారమువాడు శవాన్ని తమ్ముడు హైదరాబాదుకు తెచ్చి ఖననం చేశాడు- తర్వాత భార్య ఇతర బంధువులు అను నించి పోలీసులకు రిపోర్టుచేశారు- పోలీసులిప్పుడు అనుమాన హేతువుల్ని దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్య

తిరుమలగిరివద్ద ఒక చెట్టుకు ఉరిపోసుకొని దేవిడ్ అను ఆర్మీఆర్డినెన్స్ కోర్ శిక్షణలోనున్న యువకుడు నిన్న మరణించాడు- అతడు కనిపించడము లేదని వెదుకగా ఆతని శవము చెట్టుకు వ్రేలాడి దొరికింది. పోలీసులు పంచనామాజరిపి ఆత్మహత్యగా తేల్చారు

.....

నేషనల్ కేడెట్ కోర్ రాష్ట్రీయ సలహాసంఘం పునరుద్ధరణ

హైద్రాబాదు ఏప్రిల్ 30

రాష్ట్ర విద్యామంత్రి అధ్యక్షతన నేషనల్ కేడెట్ కోర్ ఆంధ్రప్రదేశ్ శాఖ సలహాసంఘం పునరుద్ధరించబడినది. దీనిలో నియమించబడే 17 మంది సభ్యులలో రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు కూడా చేరియుంటారు.

సోవియట్ ఉపగ్రహం కాస్మోస్-4

నిర్ణీతస్థలంలో దింపబడినటుల వార్త

మాస్కో ఏప్రిల్ 30

ఈనెల 26 వ తేదీన రష్యా అంతరిక్షంలోకి వదలిన కాస్మోస్ 4 ఉపగ్రహం సోవియట్ యూనియన్‌లో నిర్ణీత ప్రదేశమందు దిగినదట.

రోదసిలో రేడియేషన్ ప్రభావాన్ని గూర్చి పరిశోధించడానికై రష్యా ఇటీవల వదలిన ఉపగ్రహాలలో ఇది వాల్గవది కాని ఈసారి ఉపగ్రహాలలో కొలుత భూమిపైకి తెప్పించబడినది ఈ కాస్మోస్ 4

భూమి ఉపరితలంనుండి ఇచ్చిన సిగ్నల్‌ను అందుకొని ఈ ఉపగ్రహం నిర్ణీత ప్రదేశంలో దిగినదట.

.....

భారతీయ ఫలపుష్పాలు

బ్రిటన్‌లో ప్రదర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

భారతదేశంలో పండే కొబ్బరికాయలనూ, తామరపూలనూ, పాకిస్థాన్‌లో తయారయ్యే నగలూ, టిరెనూ మిడిల్ టన్‌లో డిసెంబర్ 12 వ తేదీనుంచీ ప్రారంభమయ్యే ప్రదర్శనలో చూపిస్తారు పుష్టికరువు వ్యాధికి సంబంధించిన పరిశోధనలకు నిధిని సేకరించేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటుపడుతున్నది. శామన్ వెల్తు దేశాలన్నింటినుంచీ నగలూ, ఫలపుష్పాలూ, మూలికలవంటి వాటిని ప్రదర్శించుతారు. సౌత్ డకాను, వార్త్ యార్క్ షైర్ ఫ్లవర్ క్లబ్ ఆధ్వర్యాన జరుగుతుంది ఈప్రదర్శన.

— —

అణుపరీక్షలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం

కేంద్రీకరింపబడాలని

ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

అణ్వాయుధ పరీక్షలను వ్యతిరేకముగా ప్రభుత్వేతరసంస్థలు ప్రజాభిప్రాయాన్ని కేంద్రీకరించవలసిన అవసరం కలదని ప్రధాని నెహ్రూ గాంధీశాంతి ఉద్యమ నాయకులకు సూచించారని తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ గాంధీశాంతి ఉద్యమ సంస్థ పాలకవర్గ సభ్యులముందు తమకు బ్రిటిష్ తత్వశాస్త్రజ్ఞుడు బర్ట్రాండ్ రస్సెల్ వ్రాసిన లేఖను ఉంచారు. ఆ లేఖలోరస్సెల్ పసిఫిక్‌లో యునైటెడ్ స్టేట్సు అణుబాంబు పరీక్షలు జరుపకుండా నిరోధించడానికి భారత నౌకలపంపవలసినదిగా ప్రధాని నెహ్రూను కోరారు. ఈ విధముగా నౌకలను పంపడంలోగల ఇబ్బందుల వివరిస్తూ అధికార సంస్థలు అణుప్రయోగాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కేంద్రీకరించాలని అన్నారు. రాష్ట్రపతి భవనములో గాంధీశాంతి ఉద్యమ సంస్థ సమావేశం జరిగింది ఈ సంస్థ మనదేశంలో వెలువరించే మత మరియు భాషా ఉద్రిక్తతలపై పరిశోధనల జరుపుటకు నిర్ణయించింది. గాంధీజీ సిద్ధాంతాలు బాగా పరిశోధించుటకు కూడా సంకల్పించబడింది. ఈసమావేశానికిఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జయప్రకాశ్ నారాయణ ఆచార్య కృపలానీ యు.ఎన్-ధేబర్, జైరామ్‌దాస్ దౌలత్‌రామ్ ఆర్.ఆర్. దివాకర్‌లు హాజరైనారు.

—...—

భూటాన్ ప్రధాని జిగ్మీ దోర్జీ ఆగమనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

భూటాన్ రాజధాని పారోతో భారత దేశాన్ని సంధానపరి కలుపురోడ్డు నిర్మాణ ప్రతిపాదనతోసహా యితర పరస్పర ప్రయోజనాంశాలను గూర్చి భారత ప్రభుత్వముతో చర్చించుటకు భూటాన్ ప్రధాని జిగ్మీ దోర్జీ నిన్న యిచ్చటికి వచ్చారు. ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూను విదేశీయాంగ మంత్రిత్వ అధికారులు కలుస్తారు భార్య సమేతంగా వచ్చిన జిగ్మీదోర్జీ వారం రోజులపాటు ఇచట గడుపుతారు.

— —

నిర్బంధ ప్రాథమిక విద్యను మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మున్సిఫ్

ప్రాంతానికి ఆనిపిడు పంచాయత్ సమితి గ్రామానికి అత్తిలి జిల్లా పంచాయత్ సమితి విస్తరిస్తూ ప్రభుత్వము ఉత్తర్వు చేసింది.

కోస్తాజిల్లాల కలెక్టర్ల సమావేశం

బకాయిల వసూళ్ళు పూర్తగు వరకు జమాబంది వాయిదా వేయాలని నిర్ణయం

ఏలూరు, ఏప్రిల్ 30

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లా కలెక్టర్ల సమావేశం రెవిన్యూబోర్డు ప్రధాన సభ్యుడు శ్రీ కె. యం. ఉన్నతన్ అధ్యక్షతన ఇచట కలెక్టర్ హాల్‌లో జరిగింది.

భూమిరెవిన్యూ తక్కావీబుణాల బకాయిలవసూళ్ళకై తీసుకోవలసిన గట్టి చర్యలను గూర్చి కలెక్టర్లు చర్చించారు.

ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలో భూమిరెవిన్యూ, రుణాలు దాదాపు రు॥ లక్షలు బకాయిపడినవి. ఇదుకు లక్షలు పర్యంత సంవత్సరానికి 16 లక్షలు గడచిన సంవత్సరాలకు సంబంధించిన వున్నవి- బకాయిల నేరకణ ఉద్యమానికి ప్రతిపక్షాలలో ఒక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ చొప్పున 55 గురు నియమింప బడ్డారు-

కోస్తాజిల్లాలలో జమాబందిని వచ్చే జూన్ వరకు వాయిదా వేయాలని కలెక్టర్ల సమావేశంలో నిర్ణయమైనది అంతవరకు బకాయిలవసూళ్ళ ఉద్యమం పూర్తిగాగలదు.

.....

అమెరికన్ ఆదాయాలలో విపరీతంగా హెచ్చుదల

వాషింగ్టన్, ఏప్రిల్ 30

అమెరికన్లు మార్చి నెలలో మునుపు ఎన్నడూ లేనంతగా వసూలు కొనడంతో ఆర్థిక రంగంలో మరింత చురుకుదనం వచ్చింది.

వస్తువుల ఆదాయాలు, చిల్లర అమ్మకాలు, వసూళ్ళతులు మార్చి నెలలో ఎన్నడూలేనంతగా చాలా హెచ్చాయని అమెరికా వాణిజ్యశాఖ ప్రకటనలు తెల్పుతున్నాయి. చాలా వస్తువుల అమ్మకం మొదలైనవి ఏప్రిల్‌లో కూడా హెచ్చుకున్నాయి.

మొత్తంఅన్నింటికాలసంకల ఉత్పత్తి గత సంవత్సరంలోకంటే దగ్గరదగ్గరగా నూటికి పదినుతులు హెచ్చునప్పటికీ, సరకుల ధరలు నూటికి ఒకటంతు మాత్రమే హెచ్చాయి.

మార్చి నెలలో ఉద్యోగాల సంఖ్య కూడా కిందటి మాసాలకంటే హెచ్చింది. ఇళ్ల నిర్మాణాలు అట్టి బరులో శిఖర స్థాయికి వెళ్ళి దిగిపోయినప్పటికీ, మార్చినెలలో మళ్లా హెచ్చ వారంభించాయి.

...—

దక్షిణ పోర్చుగల్‌లో ఘర్షణ

ఇద్దరి మృతి, పలువురికి గాయాలు

లిస్బన్, ఏప్రిల్ 30

దక్షిణపోర్చుగల్‌లోని అలెన్‌టెజో రాష్ట్రంలోని అజుస్ట్రిల్ పట్టణములో రివల్లిస్ గార్డులు ప్రదర్శకులకు మొన్న జరిగిన ఘర్షణలో ఇద్దరుచనిపోయారు కొందరు గాయపడినారు ఈ సందర్భముగా మొత్తం 15 గురు అరెస్టు చేయబడినారు

మేడేరోజున సమ్మెలను ప్రదర్శనలను ఏర్పాటు చేశారని ఇద్దరు అరెస్టు చేయబడగా వారిని విడిపించడానికై ప్రదర్శనలు జరిగాయి.

సిరియాలో వరదలు

ఒక గ్రామములో 50 మంది మృతి

డెమాస్కస్, ఏప్రిల్ 30

సిరియా టర్కీ సరిహద్దులో గల జాబార్ ఎల్ బిల్ గ్రామములో వరదల వల్ల 50 ఇండ్లు కూలిపోయి ముప్పదిమంది చనిపోయారు.

ఈ గ్రామానికి సిరియా సైనిక దళము పంపబడి ప్రజలు చాలావరకు వరదల నుండి రక్షింపబడినారు. ఈ ప్రాంతములోగల రైల్వే లైను గూడా వరదలవల్ల తుడిచిపెట్టుకొని పోయింది. గత 48 గంటల నుండి కురుస్తున్న వర్షపాతవల్ల ఇతర ప్రాంతాలలో ఈగ్రామపు సంబంధాలు తెగిపోయినవి

.....

కెనడా ప్రధానితో సంప్రదింపులకు మాక్మిలన్ ఒట్టావా రాక

ఒట్టావా, ఏప్రిల్ 30

బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ ప్రెసిడెంట్ జాన్ కెన్నెడీతో సంప్రదింపులు జరపి కెనడా ప్రధానితో గూడ సంప్రదింపులు జరుపుటకునిన్న వాషింగ్టన్ నుండి యిచటికి వచ్చారు.

—....

సత్యదృష్టి పుస్తకం జప్తు

హైద్రాబాద్, ఏప్రిల్ 30

గుంటూరు జిల్లాకు చెందిన శ్రీ ఏ సూర్యనారాయణ తెలుగులోరచించిన సత్యదృష్టి అనే గ్రంథాన్ని రాష్ట్ర ప్రభుత్వం జప్తుచేసినట్లు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఒక ప్రకటన చేశారు.

కేరళరాష్ట్రం పాలిటి కామధేనువు

శబరిగిరి ప్రాజెక్టువల్ల మూడులక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం

కొట్టాయం, ఏప్రిల్ 8

ధనుర్మాసము వచ్చిందంటే చాలు కేరళ రాష్ట్రము అంతటినుంచి బయటినుంచికూడా అయిదారు లక్షల మందయినా యాత్రికులు వచ్చి శబరి కొండల ఎక్కి పూజలు చేసి పోతుంటారు. ఇదొక పుణ్యక్షేత్రము.

ఈవాడి కొండవద్ద ఒక కొత్త తీర్థము వెలుస్తున్నది. ఇది మళాళీకు అతీతమయినది కేరళ రాష్ట్రానికి సిరిసంపదలు పుష్కలముగా చేకూర్చే తీర్థము ఇది

శబరి గిరి జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణము పూర్తి అయినప్పుడు, ఇక్కడ మూడులక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది అంటే కేరళ రాష్ట్రములో ఇప్పటికానికి ఇబ్బడి విద్యుత్తు లభిస్తుంది వింజం,కొక్కనే రెండు నదుల ప్రవాహాలకు అనకట్టబడి ఈ విద్యుచ్ఛక్తిని జనించేస్తారు ఈరెడూ వింజయార్ నదికి ఉపనదులు.

ఈ ప్రాజెక్టుకి 25 కోట్ల రూపాయలు-ఇందులో యంత్రాలు దిగుమతి చేసుకొనటానికి 9 కోట్ల 50 లక్షలు. దేశంలో కొనవలసిన సాధన సామగ్రి, కూలీల వేతనాలు వగైరాలకు 16 కోట్ల 8 లక్షల రూపాయలు అవుతుంది - ఈ మొత్తము ఖర్చును అమెరికా దీర్ఘకాల ఋణాల రూపంలో సహాయం అస్తుంది అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రైత్ ఏప్రిల్ 11న తిరువనంతపురం వచ్చినప్పుడు ఈ విషయము ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణము చాలా క్లిష్టమైనట్టిది రెండు ఆనకట్టలు కట్టాలి ఒకసొరంగం (టన్నెల్) నిర్మించాలి. ఒక పెద్ద విద్యుత్ ఉత్పాదకయంత్రాలయాన్ని నిర్మించాలి రెండు ట్రాన్స్మిషన్ లైన్లు నిర్మించాలి. అనేక కొత్త రోడ్లను నిర్మించాలి

ఈ పడమటి కనుమల ప్రదేశము కొట్టాయం పట్టణానికి 80 మైళ్ళు దూరాన ఉంది ఈ ప్రాజెక్టు స్థలానికి దగ్గరలో ఉన్న బస్తీ ఇదే. ఈ ప్రదేశం అంతా కొండలతో గుట్టలతో నిండి ఉంటుంది. కొన్ని కొండలు సరాసరిగా 2000 నుంచి 3000 అడుగుల ఎత్తు దాకా ఉంటాయి అంతా అడవి వన్యమృగాల మయం. ఈ మధ్యనే ఒకవాడు ఒక ఏనుగు ఎక్కడనుంచో వచ్చి ఈ ప్రాజెక్టు కాలనీద్ద బరుగుతున్న పనులుచూస్తూ కొంతసేపు నిలుచుని తన కేమీ సంబంధ లేదన్నట్టు తిరిగి వెళ్ళిపోయింది)

ఈ ప్రాజెక్టుకి 1951 మార్చి లో ప్రారంభోత్సవము జరిగింది. ముందు రోడ్లు రెలిఫోను వంటి సౌకర్యాలకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని నిర్మిస్తున్నారు ఇంతవరకు 18 మైళ్ళ మేర కొత్త రోడ్లు వేశారు. ఇందులోనుండి అనేకచోట్ల కొండలను తొలచవలసి వచ్చింది. ఒక్కొక్కసారి అయితే నరికివేసినవారు శ్రాళ్ళమీద కూర్చుని పని చేశారు.

పశ్చిమదిక్కటే ఆనకట్ట కంకరసున్నంతో కడతారు దీనివలన ప్రారంభమైంది కక్కి నదిమీద డాఫర్ డామ్ (ఎట్టతో ముందుగా కట్టే ఆనకట్ట నిర్మాణము ఇప్పుడు జరుగుతున్నది ఇసుక సున్నంతో కట్టే ఈ ఆనకట్ట దేశములో అన్ని ఆనకట్టలకంటే కాస్త భిన్నంగా ఉంటుంది దీని ఎత్తు 96) అడుగులు రెండు రిజర్వాయర్ల మధ్య నిర్మించే సొరంగము తొలచటం రెండు వైపులనుంచి ప్రారంభించారు పవర్ స్టేషన్ నీరు పంపే సొరంగము పని వ్యర్థంగా సాగుతున్నది ఇది నాలుగు మైళ్ళ దూరాన ఉండే స్టేషన్‌కి నీటిని చేరవేయాలి.

వింజయార్ నది ఉపనదులలో మరొకటి అగు ముళియార్ మీద ఒక చోట పవర్ హౌస్ నిర్మాణానికి స్థలాన్ని సిద్ధము చేశారు ఈ పవర్ హౌస్‌కి అరు జనరేటర్లు ఉంటాయి ప్రతి ఒకటి 60,000 కిలోవా

ముఖ్యమంత్రి ప్రభృతులకు విందు

ఎగ్జిబిషన్ క్లబ్‌లో

హైదరాబాద్, ఏప్రిల్ 30

ఉస్మానియా పట్టభద్రుల సంఘం ఎగ్జిబిషన్ సొసైటీ మొదలైన అనుబంధ సంస్థలు సంయుక్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తదితర మంత్రుల గౌరవార్థం ఎగ్జిబిషన్ క్లబ్‌లో మొన్నరాత్రి విందు యేర్పాటు చేశాయి. విందుకు 2 వందలమంది హాజరైనారు. వీరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రెవెన్యూ ప్రణాళికల మంత్రులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, డా॥ఎం. చెన్నారెడ్డి భవనాలు హైవేస్ శాఖల మంత్రి జనాబ్ మీర్ అహ్మద్ అలీఖాన్, వ్యవసాయ కార్మిక శాఖల మంత్రులు శ్రీయుతులు ఎ. జలరామారెడ్డి, వి. వి. గురుమూర్తి న్యాయసమాచార శాఖల మంత్రి వి. వి. సత్యనారాయణ దేవాదాయాల మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి గారు. ఉస్మానియా పట్టభద్రుల సంఘ అధ్యక్షులు శ్రీ గోపాల్ రావు ఎల్లోపే అతిథులకు స్వాగతం చెప్పారు. రాష్ట్రముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతపత్రాలు సమర్పించబడినవి. ముఖ్యమంత్రి తమకు సంస్థల తరఫున అరిచిన సత్కారానికి కృతజ్ఞతలు తెలిపిన అనంతరం హైదరాబాదు అలిండియా రేడియో కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనాలు నిర్వహించబడినవి.

—....

అదిలాబాదు మున్సిపాలిటీ 2వ నియోజకవర్గ యెన్నిక

హైదరాబాదు ఏప్రిల్ 30

అదిలాబాదు నగర మున్సిపాలిటీకి చెందిన 2 వ నియోజకవర్గ సభ్యుని యెన్నిక వచ్చే జూన్ 15వ తేదీలోపల జరిపాలని రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వు చేశారు.

కాంగ్రా నుండి లోకసభకు హేంరాజ్ యెన్నిక

చండిగర్, ఏప్రిల్ 30

పంజాబులోని కాంగ్రా నియోజకవర్గమునుండి లోకసభకు శ్రీ హేంరాజ్ (కాం) తిరిగి యెన్నికయ్యారు. సమీపప్రత్యర్థి శ్రీ సర్వన్ కుమార్‌ను ఆయన 39,180 ఓట్ల తేడాతో ఓడించారు.

పోలింగువివరాలు: ఓటర్ల సంఖ్య 4,31,812, పోలైన ఓట్లు 18,781, శ్రీ హేంరాజ్ (కాం): 13,834; శ్రీ సర్వన్ కుమార్ (ఇం): 44167; శ్రీ దాల్చ్ సింగ్ (క): 86868; శ్రీ భగవన్ గురు (ఇం), 25 76; చెల్లని ఓట్లు 66-9 చివరి అభ్యర్థి డిపాజిట్టు పోయింది.

కాంగ్రా ఫలితముతో పంజాబు లోకసభా స్థానాలు 22 ఫలితాలు వెల్లడయినవి. 21 స్థానాలకు ఫిబ్రవరిలోనే యెన్నికలు జరిగాయి. ప్రస్తుత పార్టీబలాబలాలు యీవిధంగా నున్నవి. కాంగ్రెసు: 14, అకాలీదళ్: 8, జనసంఘము: 8, సోషలిస్టు పార్టీ: 1, ఇండెపెండెంట్లు: 1.

.....

శ్రీ సుకర్నో బ్రిటన్ పర్యటన రద్దు

లండన్, ఏప్రిల్ 30

మ్యాగ్నీయారమస్య కారణముగా ఏర్పడిన అశాంతస్థితి ఇంకా పైకి అగుపించుచున్న లండన్‌కు రావడం ఇండోనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో మానుకున్నారని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రకటించినది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు అధికారికముగా మే రెండవ వారములో శ్రీసుకర్నో రావాలని అనుకున్నారు మొదట.

200 మంది సాయుధ నాగా విద్రోహులు

పాకిస్తాన్ వైపు

పురోగమిస్తున్నారని వార్త

షిల్లాంగ్, ఏప్రిల్ 30

200మంది సాయుధ నాగా విద్రోహులు తూర్పుపాకిస్తాన్ వైపు పురోగమిస్తున్నారని అధికారిక్యా తెలిసింది. వారు తూర్పు పాకిస్తాన్‌కు యెందుకు వెళ్ళుచున్నారో తెలియదు. వారి నాగా నాయకుడు ఫిజోకు ఢాకాలో స్వాగతము చెప్పుటకు వెళ్ళుచున్నట్లు విప్లవకారులు ప్రచారముచేస్తున్నారు. ఫిజో తరలోనే లండన్ నుండి వస్తున్నాడని వారు భావిస్తున్నారట. నాగా విద్రోహులు తమ పోరాటానికి పాకిస్తాన్ ప్రభుత్వమద్దతు సహకారాలుపుటకు వెళ్ళుచున్నారని గూఢాచారులు మరొక వర్తమానమందింది. ఈ నాగాని విద్రోహులు మార్టార్లు, రైఫిళ్ళు మొదలయిన ఆయుధాలను తమవెంట తీసుకవెళ్ళుచున్నారని యిచటికందిన సమాచారములో యుంది.

నాగా విద్రోహులచే పట్టుబడ్డ 4గురు వైమానికులు

నాగా విద్రోహులచే పట్టుబడినలుగురు ఐ-ఎ-ఎఫ్- వారు అస్సాం సరిహద్దులో యింఫాల్ వారి నిర్బంధములోనే యున్నారని జాతీయ సమాచారమందింది. గత పాయంత్రము యిచటి అధికారవర్గాలద్వారా తెలిసింది.

కలకత్తానుండి వెలువడు ఒకపత్రిక గత శుక్రవారము వారు విడువబడ్డారని ప్రచురించిన వార్తపై అధికారవర్గాలు పైవిధముగా తెలియజేసినవి.

నాగా విద్రోహులు బంధించిన 7గురి విడుదల

గత గురువారము నాగా విద్రోహులు యెత్తుకపోయిన 7 గురు వ్యక్తులు రెండురోజుల నిర్బంధానంతరము విడిచిపెట్టబడ్డారని, వారు హోఫ్‌లాంగ్‌కు తిరిగి వస్తున్నారని సమాచారమందింది.

ఉత్తర కచార్ పర్వతాలలో హోఫ్‌లాంగ్‌నుండి 28మైళ్ళ దూరంలో రెండు ప్రభుత్వ జీపులను నాగావిద్రోహులు వశపరచుకొని అందలి 7గురిని యెత్తుకపోయారు. జీపులను మాత్రం గురువారము సాయంత్రము వరకు వినియోగించుకొని పగలు తెడిన పరిస్థితిలో రోడ్డుపక్క విడిచివెళ్ళారు.

సాగర్ వైస్‌ఛాన్సలర్: శ్రీ గణేశ్ ప్రసాద్ భట్ ఎన్నిక

జబల్‌పూర్, ఏప్రిల్ 30

మధ్యప్రదేశ్ మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గణేశ్ ప్రసాద్ భట్ సాగర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా యెన్నికయ్యారు శ్రీ భట్‌కు 18 ఓట్లు రాగా ప్రత్యర్థి శ్రీ యుగానందన్‌కు 57ఓట్లు వచ్చాయి. రెండవప్రత్యర్థి 46 ఓట్లు సంపాదించాడు శ్రీ యుగానందన్ రాయ్‌పూర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాలు. రెండవ ప్రత్యర్థి శ్రీ నాందేడులారే జాతీయ సాగర్ విశ్వవిద్యాలయంలో లెక్చరర్.

పాక్ నేషనల్ అసెంబ్లీకి లీగ్ నాయకులు

దాదాపు సగంమంది యెన్నిక

అయ్యారట

రావల్ పిండి, ఏప్రిల్ 30

గతశనివారం జరిగిన పాకిస్థాన్‌లో నేషనల్ అసెంబ్లీకి జరిగిన యెన్నికలను బట్టిచూస్తే పాక్ ప్రజలు దేశ వ్యవహారాలను రాజకీయ పార్టీలే నిర్వహించాలని అభిప్రాయాన్ని కలిగి యున్నట్లు తేలింది

రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా ప్రభుత్వం యెన్నికలు నిర్వహించడం ప్రకటన జారీచేసినా వల్ల పాకిస్థాన్‌లోని 75 స్థానాలలో దాదాపు సగము స్థానాలకు ముస్లింలీగ్‌కు చెందిన నాయకులు యెన్నుకోబడినారు.

పాక్‌లో అల్లాలు తెలిసేటుటకు, నైతిక పతనానికి, విచ్ఛిన్నకర శక్తులు తలెత్తుటకు రాజకీయపార్టీలే కారణమని యెన్నికలకు పూర్వమే ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ హెచ్చరించారు. అయినా ఆయన హెచ్చరికను ప్రజలు నిర్లక్ష్యమే చేశారు.

ఆగమ ధార్మికశిక్షణ శిబిరము

చేర్లపల్లి, ఏప్రిల్ 30

శ్రీ వైఖానస పండిత పరిషత్తు గుంటూరుజిల్లా ఈమని లో మే 6 నుండి 18 వరకు ఉచితభోజన సౌకర్యముతో ఆగమ ధార్మికశిక్షణ తరగతులు నడుపబడును.

ఈ తరగతులలో శేరదలచువారు తమ విన్నములతో, అహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ వైఖానస పండిత పరిషత్, ఈమని గుంటూరుజిల్లా అను చిరునామాకు దరఖాస్తు పంపవలెనని పరిషత్ కార్యదర్శి శ్రీ దీవి రామాచార్యులు ఒక ప్రకటన చేశారు.

శక్తి సర్వ శాస్త్రార్థం

కిర్లోస్కర్ మోటార్లు



"అత్యుత్తమం" అని ధ్రువపరచుటకంటె వలుకుట అతిసులభం. కాని దేశమంతటా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు, బట్టల మిల్లులు, ఇరిగేషన్ పథకములు మొదలైన వాటియందుగల ఆపరేటర్లు - కిర్లోస్కర్ మోటార్లు ప్రతీక్షోధనా మూలకంగాను అత్యుత్తమమైనవిగా ధ్రువపరచబడినవని అమోదించుకున్నారు. ఈ సఫలసిద్ధికి కారణములు: వాటి దృఢమైన నిర్మాణం, అత్యంత అధిక బరువులాగే శక్తి మరియు పోషణ ఖర్చు తక్కువ.

జ్ఞాపకముంచుకోండి కిర్లోస్కర్ మోటార్లు పరిశోధనానుభవముతో అధునాతన సమూనాలలో రూపొందించబడి బాహుళ్యంగా నడక శోధనలు జరుపబడినవై యున్నవి. 260 హెచ్. పి. వంకు వివిధ రకములలో లభించుచున్నవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

888/2 అండర్ 8, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం. ప్ర)

హెడ్ ఆఫీస్: కిర్లోస్కర్ వాడి, జిల్లా. సాంగ్లి, మహారాష్ట్ర స్టేట్

4 వ సంయుక్త వారం!

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, ధూళిపాళ్ళ సీతారామశాస్త్రి, రేలంగి డా॥ ప్రభాకర్ రెడ్డి, వారీనాథ్, నాగభూషణం, అంజలి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం,

అశోక్ హైద్రాబాద్ | మనోహర్ సికింద్రాబాద్ | మార్కండేయ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

జగపతి పిక్చర్స్:

ఆరాధన

తా: వాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, రేలంగి, గిరిజ, రమణారెడ్డి

రాహత్ మహల్- ముషీరాబాద్.

నేడు 2 ఆటలు: 6-00 9-30

హన్‌మాన్- మహబూబ్‌నగర్ | ప్రభాత్- ఖమ్మంమెట్టు

జైహింద్ టాకీసు- మార్కాపేట్

—వాణి రిలీజ్

హైదరాబాదు-ఎ

416.4 మీ (740 కిలోసై)

బుధవారం మే 2

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని. 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే). 7-30 ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్. 8-00 అం-వా. 8-15 హిం-వా 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికులకార్యక్రమం. విజయవాడ నుండి రిలే). 1-00 మహిళాసమాజం, 1-30 మీరా పద్యాలు: ఖయాల్, 1-50 తె-వా. 2-00 హైదరాబాద్ రిలే 2-10 ఉ-వా, 2 21 హైదరాబాద్ రిలే. 2 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ వార్తలు, 7-00 తె-వా. 7-15 ఆదాన్ ప్రదాన్, 7-30 లోగీతలు కోరిన పాటలు, 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే). 8 30 ఆంగ్లంలో, 8-40 అరవిన్ పరిశీ: సితార్, 9 00 అం-వా. 9-15 ఉ-వా. 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుశీలా వ్యాపారి, 10-00 మీరాపద్యాలు: ఖయాల్, 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (499 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె 7.45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 2-00 ద్వారం దుర్గాప్రసాద్ రావు: వయొలిన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

6.12 మీ (499) కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వరె, 9-15 సంగీత రూపకము నుండి పాటలు, 9 30 హైదరాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 5-30 శుభోదయం 6-35భక్తి రంజని, (హైదరాబాదునుండి రిలే). 6-55 ప్రసార విశేషాలు 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 హైదరాబాదు వరె 8.00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజము, (హైదరాబాదు నుండి రిలే), 1-30 ఎస్. పద్మ. సి.వి. కౌసల్య, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 డాక్యుమెంటరీ చిత్రసమీక్ష, 7-40 విరామ సంగీతము. 7-45 లలిత సంగీతము: ప్రఖ్య ఆంజనేయ శాస్త్రి. 8 01 మనమంతా ఒకటే నాటిక రచన: వేదుల అక్కణ్ణమూర్తి. 8-30 ఆకాశవాణి వాద్యబృందము, 8.45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9-00 అం-వా 9-15 లలితసంగీతం: ప్రఖ్య ఆంజనేయ శాస్త్రి, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 ఎస్ పద్మ. సి. వి. కౌసల్య 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

—...

పూరమల్ గ్రామంలో అగ్ని ప్రమాదం

12 గుడిసెలు కాలి 20వేలు నష్టం

హైదరాబాదు, ఏప్రిల్ 30

ఉప్పల్ రోడుపైగల పూరమల్ గ్రామములో నిన్న మధ్యాహ్నము అగ్నిప్రమాదము సంభవించి 12 గుడిసెలు కాలిపోయాయి. ఈ ప్రమాదం వలన నష్టము 20 వేలు ఉంటుందని అంచనా వేశారు- మంటలార్పడానికి మూడు గంటలు శ్రమించాల్సి వచ్చింది.

—...

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

1962-63 సంవత్సరానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రము రు 1 25 కోట్ల ఋణాన్ని మంజూరు చేసినది

1955-53 నుండి ఈ ప్రాజెక్టుపై కేంద్రము ఇచ్చిన అప్పుపై మొత్తము కలుపుకొని రు. 45.92 కోట్లు.

పాక్ జరుపు యెట్టి దురాక్రమణ నైనా ప్రతిఘటిస్తాం

అందుకు భారతదేశం సర్వసన్నద్ధమేనని రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పాకిస్తాన్‌నుండి కొండతెగల వారుగాని యితరులుగాని కాశ్మీర్ పైనగాని లేక దేశమందలి యే యితర భూభాగంపైనగాని దురాక్రమణకు పూనితే అట్టి దురాక్రమణ నెదుర్కొనుటకు భారతదేశం సర్వసన్నద్ధంగా నున్నదని నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

గతవారం పాక్ ప్రతినిధి సర్ మొహమ్మద్ జఫుల్లాఖాన్ భద్రతా మండలిలో ఒక ప్రకటనచేస్తూ కాశ్మీర్ సమస్యా పరిష్కారం కాకున్న కాశ్మీర్ పై తిరిగి కొండతెగలవారు దురాక్రమణ జరుపుటో లేక అగ్రరాజ్యాలు రంగంపైకివచ్చుటో జరుగుతుందని అన్నారు. శ్రీ నెహ్రూ శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నకు సమాధానమిస్తూ పై విధంగా ప్రకటించారు.

మనము తీసుకోబోయిన నిర్ణయాలపై పాక్ తెదిరింపుల ప్రభావం కొద్దిగూడా పడదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

యుద్ధ విరమణరేఖ ప్రాతిపదికపై వ్యవస్థ పర్దుబాటుతో కాశ్మీర్ వివాద పరిష్కారానికి యింతకుముందు చేసిన ప్రతిపాదనకు యింకా అవకాశముందా? అని శ్రీ ఎ. వి. వాజ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు అట్టి ప్రతిపాదనను పాక్ ప్రెసిడెంట్ నిరాకరించారు గనుక ప్రస్తుతం అవకాశం లేదని నెహ్రూ సమాధానమిచ్చారు.

పాక్ ప్రెసిడెంట్ ఒకవైపు సంప్రదింపులు జరుగాలంటూ మరొకవైపు తెదిరిస్తూ ప్రకటనలు చేస్తున్నందున ప్రభుత్వవైఖరి యేమిటని శ్రీ ఎ. యం. తాహిర్ ప్రశ్నించగా పాకిస్తాన్ ఆధ్యర్యాన అంతర్జాతీయ సమితిలో లేయజడుచున్న ప్రకటనలన్నీ అంతర్జాతీయ నిరాధారమైనవని తెదిరింపు వల్ల కాశ్మీర్ వివాదం పరిష్కారం కాదని శ్రీ నెహ్రూ ప్రత్యుత్తరించారు

శ్రీ ఎస్.ఎస్ ఎన్. టంకాప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ "14 సంవత్సరాల క్రితం పాక్ పక్షాన జఫుల్లాఖాన్ కాశ్మీర్ సమస్యను భద్రతా మండలిలో మొట్టమొదట లేవదీశారు. అప్పుడు పాకిస్తాన్ కొండతెగలవారు కాశ్మీర్‌లో ప్రవేశించారని భారతదేశం ఆరోపించగా ఆయన ఖండించారు. పాక్ సైన్యం కాశ్మీర్ పై దురాక్రమణ జరుపలేదనికూడ అయన వాదించారు. కాని పమితిచే నియమించబడిన కమిషన్ అతిత్వరలోనే పాక్ వాదన శుద్ధ అబద్ధము, నిరాధారమైనదని తెల్పివేసింది" అని చెప్పారు.

కాశ్మీర్ ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని తాను 1948 లో చేసిన ప్రతిపాదనను ఆధారంగా తీసుకొని జఫుల్లాఖాన్ వాదించుటను ప్రస్తావించి 19.8 తర్వాత సాధారణ యెన్నికల యూనంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని శ్రీ నెహ్రూ తెలిపారు ప్రస్తుతం కాశ్మీర్ సమస్య భద్రత మండలిలో చర్చకు వచ్చిందగునక యింతకు అధికంగా మాట్లాడుటకు ప్రధాని నిరాకరించారు.

హిమాచల్ ప్రదేశ్ ఓట్లులెక్కింపు ప్రారంభం

మే 8వ తేదీవరకు అన్ని

ఫలితాల ప్రకటన

సిమ్లా, ఏప్రిల్ 30

హిమాచల్ ప్రదేశ్ ప్రాంతీయ మండలి 41 నియోజక వర్గాలలో పోలింగు నిన్నటితో ముగిసింది ప్రాంతీయ మండలిస్థానాలతోపాటు 4 పార్లమెంట్ స్థానాలకు గూడ పోలింగ్ నిర్వహించబడింది పోలింగ్ శుక్ర, ఆదివారాలందు జరిగింది. 85 శాతం పోలింగ్ జరిగిందని భావించబడుచున్నది. ఓట్ల లెక్కింపు నేడే ప్రారంభమైంది మే 8వ తేదీవరకు అన్ని ఫలితాలు ప్రకటింపబడుతాయి.

.....

తారాపూర్ అణు విద్యుత్ కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

తారాపూర్‌లో నిర్మింపబడే అణు విద్యుచ్ఛక్తి కేంద్రములో తొలుత 3లక్షల కిలోవాట్ల విద్యుదుత్పాదనకు నిర్ణయించబడినా ఈ ఉత్పత్తి లక్ష్యము పెంచబడే అవకాశము ఉన్నదని నేడు రాజ్యసభలో విదేశీవ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

...—

పబ్లిక్ గార్డెన్సులోని అజంతా పెవిలియన్‌లో యేర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు మే 3 వ తేదీ సాయంత్రము 6 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

నయాబజార్ హైస్కూలు వార్షికోత్సవం

ఖమ్మంలో

(స్వ వి)

ఖమ్మం ఏప్రిల్ 30

ఖమ్మం పట్టణం నయాబజారు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం యీ నెల 24న పాఠశాల ఆవరణలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉటుకూరు రంగారావు అతిథులకు స్వాగతం చెప్పారు. పాఠశాల నిర్వహణలో అమూల్య సలహాలిచ్చిన పంచాయతీసంఘం మరియు విద్యాశాఖాధికారి మరియు సోదరోపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు సమర్పించారు. శ్రీ రంగారావు పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు.

అనంతరం విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ జగదీశ్వరరావు విద్యార్థి సంఘ నివేదికను విన్పించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఎంతో సహకరించిందని వారికి విద్యార్థుల పక్షముగా కృతజ్ఞత లర్పిస్తున్నానన్నారు.

శ్రీ ఏ. రామచంద్రరావు పాఠశాలపక్షంగా ప్రచురించబడుతున్న "ఆంధ్రసరస్వతి" మేగజైన్ నిమిత్తం సముఖులు పంపిన సందేశాలు వినిపించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కాంసెట్టి రామకృష్ణయ్య తమ ప్రసంగములో సంఘటితవర్గం తమవిల్లల సక్రమ పర్యవేక్షణ ఉపాధ్యాయులు పాఠశాలలోగరపే శిక్షణ కెంతో ఉపకరిస్తుందని, విద్యార్థులు తమ అమూల్యమైన కాలాన్ని విద్యాసముపార్జనకే వినియోగించాలని అన్నారు.

శ్రీ హీరాలాల్ మోరియా ప్రసంగిస్తూ పట్టణంలోని పాఠశాలలన్నిటికీ ఈపాఠశాల ముఖ్యంగావున్నదని సంఘటితవర్గం పాఠశాల సక్రమనిర్వహణకు ఎంతో తోడ్పడుతున్నదని అన్నారు ప్రధానోపాధ్యాయులు ఎంతో అనుభవం తో విద్యార్థులకు అభిమాన పాత్రులై పాఠశాలాభివృద్ధికి కృషి చేస్తున్నారని, సంఘటితవర్గానికి ఉపాధ్యాయవర్గానికి మధ్య చక్కని సలహా సంప్రదింపులుండడం అత్యవసరమని శ్రీ మోరియా అన్నారు.

శ్రీ పెండ్యాల యజ్ఞనారాయణ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

విద్యార్థిసంఘ కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.

వీడ్కోలు విందు

జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ఐ.ఎ.ఎస్. ఇటీవలి అయిన పదవీవిరమణలో ఏప్రిల్ 24న జిల్లా పరిషత్ అధ్యక్షులు, మరియు కార్యదర్శి పరిషత్ పక్షంగా వీడ్కోలు విందు జరిపారు.

చైర్మన్ శ్రీ తెంగళరావు కలెక్టరుగాను వచ్చిన అవతికాలంలో జిల్లా అభివృద్ధికి చేసిన సేవాకృషులను అభినందించారు

ఉర్దూ కవి సమ్మేళనం

ఖమ్మం ఉర్దూ సాహితీసమితి ఆధ్వర్యములో ఇక్కడ స్థానిక ఉర్దూ కవి సమ్మేళనం గత దినమున జరుపబడింది ఈ సమ్మేళనానికి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సికిందర్ మొహమ్మద్, బర్కత్, ఖుర్షీద్, షాహ్, షేక్ అహ్మద్, మైసవార్ అలీఖాన్ ఇంకా కొందరు కవులు పాల్గొన్నారు.

కార్యదర్శి కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది

మద్రాస్ నుండి ఆంధ్రకు మార్చబడిన ప్రాంతాలు

హైదరాబాద్, ఏప్రిల్ 30

పటాన్‌చెర్ అభ్యర్థుని అనర్హుడని ఆంధ్రకు మార్చబడిన ప్రాంతాలలో అమలులోనున్న మద్రాస్ చట్టాలస్థానే ఆంధ్ర శాసనాల అమలుపరచుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ సంబంధంగా రాష్ట్ర శాసనసభలో ఒక బిల్లు ప్రతిపాదింప జరుగుతుంది.

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదా?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

డబ్బులో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. అనోటీసు మీ కర్థ కేకరోశే క్రింది వివరాలు తెలుపుతూ కరెక్టు కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విరమము (మాసవారి, త్రైమాసికము, అర్ధ సం. సం., వార్షిక)
- యావిలు పేరు (ఇంకను పాత యావిలు మీ పట్టా కృతకరాలు మాత్రమున్నవి)

ప్రీమియం కనూడ చేయుటకు కార్యాలయమునే అడుగుటకంటె పై వివరాలు తెల్పుటకైనా పై సూచించిన వివరాలను తెలపకుండుట. అందువల్ల ఆ వివరాలు కరెక్టు కార్యాలయమునకు సమయానికి చేరుటకు సంపూర్ణ సహకారమివ్వగలరు.

ప్రీమియం నోటీసు మీకు అందక పోతే దానికొరకు మీరు అగవద్దు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా — మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ

ABP/LIC/AS-140 TEL.

మంచిర్యాల గ్రామపంచాయతీ కృషి

నల్లగొండ, ఏప్రిల్ 30

గ్రామంలో నివసించే ప్రజలకు అవసరమయ్యే వివిధ వసతులు కల్పించుటకై కరీంనగర్ జిల్లాలోని మంచిర్యాల గ్రామపంచాయతీ చేసిన కృషి గణనీయమైనదనటానికి గ్రామస్థులకు సమృద్ధిగా మంచి నీరు లభించుటమే ప్రత్యక్ష నిదర్శనం. ప్రజల సహకారముతో మంచినీటి నూతులు గ్రామములో త్రవ్వబడ్డాయి రూ. 10వేలు ఖర్చుతో అప్రోచ్ రోడు నిర్మించబడ్డాయి. 2 హైస్కూలు భవనాలు నిర్మించడానికి రూ. 20 వేలు ఖర్చు కాగలదని అంచనా వేయబడినది. ఇండ్లు నిర్మించుకొనుటకై 6గురు హరిజనులకు ఒక్కొక్కరికి రూ. 6వందలు చొప్పున గ్రాంట్లు యివ్వబడ్డాయి. సహకార పరపతి సంస్థ యేర్పాటు చేసి తద్వారా రూ 5 వేలు ఆర్థికసహాయం యివ్వటం జరిగింది. గ్రామములో ఒక కమ్యూనిటీ రేడియో సెట్టు నెలకొల్పబడినది.

నేడే చూడండి.

రాజ్యం పిక్చర్స్

హరిశ్చంద్ర

(తెలుగు)

తా: లక్ష్మీరాజ్యం, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రాజనులోచన, రేలంగి.

చిత్రా టాకీస్

సికింద్రాబాద్

ఆటలు: 6-0, 9-30

—టి. వి పిక్చర్స్ విడుదల

6 వ వారం

వాసు ఫిల్మ్స్ (మద్రాసు) వారి

* ఝూల *

తా: వైజయంతిమాల, సునీల్‌దత్, వాణిశ్రీ.

నౌరంగ్

(ఎయిర్ కండిషన్డు) ఫోన్: 4776

ఆటలు: 3-30, 6-90, 9-30.

3 వ వారం

లక్ష్మీ- వాండేడ్.

2 వ వారం

చంద్రకాంత్- రాయచూర్

—ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతివారు అద్భుతంగా పొగడుచున్న ఉత్తమ చిత్రం

బాబూ మూవీస్ వారి:

మంచి మనసులు

(తెలుగు)

నిర్మాత: సి. సుందరం | దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

తా॥ వాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి రంగారావు, జానకి, వాసంతి, రమణారెడ్డి, నాగభూషణం మొ॥

కమల్ హైద్రాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

తదుపరి మార్పు: అశోక్ - నిజామాబాదు

శ్రీ ఫిల్మ్స్ విడుదల

స్థానిక వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 30
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్రులు బియ్యం	55-00 58-50
గుజ్జాలు	59-50 61-00
నెం. 19 నెంబర్లు	52-00 58-00
దొడ్డు బియ్యం	49-00 54-00
గర్కులు	55-00 56-00
హానకర్రాలు	56-00 59-00
బంగారు తీగెలు	78-00 80-00
గొట్టిబియ్యం	46-00 49-00
24 నెంబర్లు	64-60 66-00
ఎన్.కె.కె. బియ్యం	63-00 65-00
కొత్తపాంబర్లు	69-00 74-00
పాతపాంబర్లు	78-00 94-00
కుసుమ బియ్యం	56-00 57-50
పచ్చజొన్నలు	86-50 88-00
తెల్ల జొన్నలు	86-00 89-50
తెల్లజొన్నలు	42-00 46-00
పసుపు	145-00 150-00
కందులు పెద్దవి	43-00 45-50
కందులు చిన్నవి	38-00 41-00
మినుములు	69-00 71-00
పెసలు	42-00 44-00
పెసలు	47-00 51-00
ఉలవలు	26-50 29-00
బెల్లం	84-00 42-00
మిరపకాయలు	115-00 200-00
చింతపండు	62-00 90-00
వుల్లిగడ్డ	8-00 12-00
యెల్లిగడ్డ	66-00 75-00
తెల్లనువ్వులు	115-00 125-00
అముదాలు	62-00 63-00
ధనియాలు	58-00 65-00
కుసుమలు	48-00 51-00
ఇలాకాపల్కు పెద్దది	100-00 104-00
ఇలాకాపల్కు సం॥ 18	72-00 80-00
బన్సి గోధుమలు	57-00 64-00
శర్బతి గోధుమలు	65-00 69-00
పత్తిగింజలు	81-50 84-00
కందిపప్పు పెద్దది	59-00 61-00
కందిపప్పు చిన్నది	53-00 55-00
పెసరపప్పు	52-00 55-00
మినుపపప్పు	93-00 95-00
పెసరపప్పు	69-00 72-00
పల్కుమూవె 10 కిలో	18-50 18-62
కల్కి పిండి	23-75 24-00

ప్రకటన

ఒక ప్రముఖ ఇన్స్యూరెన్సు కంపెనీ ఇండియాలోని వివిధ ప్రదేశములోను బ్రాంచి మేనేజర్లు, డిస్ట్రిక్టు మేనేజర్లు, రెసిడెన్సియల మేనేజర్లు, ఇన్ స్పెక్టర్స్, మరియు డైరెక్టు ఇన్ స్పెక్టర్ల నియమించ దలచియున్నది.

మోటార్, ఏసిడెంట్ ఇన్స్యూరెన్సు వ్యాపారంలో అనుభవము గలిగి యున్నవారు పూర్తి వివరములతో బాక్స్ నెం. 46 C/o గోలకొండ పత్రిక, హైదరాబాద్ అడ్రసుకు దరఖాస్తులు పంపవలెను.

హైదరాబాద్ సాగర్ టాకీసులో

నేడు 2-45 కు మ్యాట్నీతో ప్రారంభం

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30.



మాల్డా, తూర్పు పాకిస్తాన్‌లలో జరిగిన సంఘటనలు

చాలా దురదృష్టకరమైనవని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పశ్చిమ బెంగాల్‌లోని మాల్డాలో జరిగిన సంఘటనలగూర్చి పాకిస్తాన్ పత్రికలలోను కొన్ని విదేశీ పత్రికలలోను అతిశయోక్తులతో వార్తలు ప్రచురింపబడటాన్ని ప్రధాని నెహ్రూ విమర్శించారు.

పి.సి. బారువా ఈ సమాచారాన్ని సభ దృష్టికితెస్తూ చేసిన ప్రతిపాదనపై మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ ఈ సంఘటనలకు సంబంధించిన పూర్తి వివరాలు తమవద్ద లేవని కాని పాక్ పత్రికలలో వాయవికినటుల అధిక సంఖ్యలో మరణాలు జరుగలేదని పాకిస్తాన్‌కు ముస్లిములు చాలా మంది వలస వెళ్ళారనడముగూడా అసత్యమేనని తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌లోని దక్షిణ్ పాహిలో మతకలహాలు జరిగి చాలా మంది చనిపోయినటులు గృహదహనాలు జరిగినటులు ప్రభుత్వానికి సమాచారము అందిందని ప్రభుత్వము వానికి సంబంధించిన వివరాల సంపాదించదలచినా అది సులభ సాధ్యమైన పనికాదని మాల్డా మరియు తూర్పు పాకిస్తాన్‌లో ఇట్టి సంఘటనలు జరుగడము విచారకరమని ప్రధానినెహ్రూ మాటించారు.

హైదరాబాద్ నగర ప్రాచీన ఔన్నత్యం

శ్రీ సి. కె. భట్టాచార్య ప్రశంస

హైదరాబాద్, ఏప్రిల్ 30

చారిత్రాత్మకమైన హైదరాబాదు నగర ప్రాచీనఔన్నత్యం చెక్కుచెదరకుండా కాపాడుటకై యిటు ప్రజలు అటు రాష్ట్రప్రభుత్వం చేస్తున్నకృషి తీసుకొంటున్న శ్రద్ధాసక్తులుగమనార్హములని అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షులు శ్రీ సి. కె. భట్టాచార్య పేర్కొన్నారు.

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ స్థాయీసంఘ సభ్యుల గౌరవార్థం నిన్న గాంధీభవన్‌లో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర బూథర్ యేర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనాలలో పాల్గొన్న కళాకారులకు మహాసభ అధ్యక్షులు శ్రీభట్టాచార్య కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగించారు. ఆయన తమ ప్రసంగంలోవిశ్వకవి రవీంద్రనాథ టాగోర్ కొత్తఢిల్లీ నగరాన్ని సందర్శించినపుడు పొందిన అనుభూతులను, హైదరాబాదులో తాము నిన్న తిలకించిన వివిధ ప్రదేశాలగురించి వివరిస్తూ ఢిల్లీ హైదరాబాదు నగరాలను సరిపోల్చి ఉభయ నగరాలమధ్యవున్న సంస్కృతి తేడాలను పేర్కొన్నారు.

హైదరాబాదు పూర్వ చరిత్రను తెలుపు ప్రాచీన వస్తువులను కళాఖండాలను పరిరక్షించవలసిన అవసరమెంతైనావున్న దన్నారాయన.

హైదరాబాదు నగరము సమగ్ర సంస్కృతి కేంద్రంగా రూపొందిన ప్రాంతమని విభిన్న దృక్పథాలతోకూడినవివిధపాంప్రదాయాలుగలసంస్కృతిఅభివృద్ధి చెందడానికి ప్రాంతం అన్ని విధాల అనుకూలవున్నదన్న అభిప్రాయాన్ని శ్రీ భట్టాచార్య వ్యక్తంచేశారు.

వివిధ సంస్కృతుల కేంద్రముగా హైద్రాబాదు నగరం అభివృద్ధి చెందినా, భారతీయ ప్రాచీన సాంస్కృతిక నిలయంగానే వుంటుందన్నారాయన.

సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలను గురించి మాట్లాడుతూ నేడు భారతీయ లలితకళలు (సంగీతనృత్యాదులు) పునరుద్ధరించబడే స్థితిలోవున్నాయని శ్రీ భట్టాచార్య చెప్పారు.

పసిఫిక్‌లో యు. ఎస్. అణు బాంబు పరీక్షలు

వాషింగ్టన్, ఏప్రిల్ 30

పసిఫిక్ సముద్ర ప్రాంతములో యునైటెడ్ స్టేట్సు ప్రస్తుతము సాగిస్తున్న అణుపాటవ పరీక్షలలో కొన్ని హైడ్రోజన్ బాంబులువివిధ ఎత్తులలో ప్రయోగించి చూడబడుతాయనితెలుస్తున్నది.

యు-ఎస్-రక్షణశాఖ పరిశోధనా విభాగపు డైరెక్టరు డాక్టరు హెరాల్డు బ్రౌన్ నిన్న ఒక టెలివిజన్ యింటర్వ్యూలో ఈ విషయము తెలిపారు. అతడు వీరు హైడ్రోజన్ బాంబులు ఏయే తేదీలలో ప్రయోగించబడేవి తెలుపలేదు.

తణుకులో చోరీ

తణుకు, ఏప్రిల్ 30

తణుకులో ఒక పారిశ్రామికవేత్త యింట్లో యీనెల 26న జరిగిన దొంగతనము కారణంగా ఒక వజ్రాలహారం 10 వేల రూపాయలు నగదు పోయాయని తెలుస్తున్నది.

ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ

ప్రెసిడెంట్ సుకర్నో ప్రశంస

జకార్తా, ఏప్రిల్ 30

ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీ 7వ జాతీయ మహాసభలో నేడు అకస్మాత్తుగా అధ్యక్షుడు సుకర్నో అరగంటసేపు ప్రసంగించి ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీ సామర్థ్యాన్ని పెరుగుతున్నబలాన్ని ప్రశంసించారు.

గత సంవత్సరంలో ఇండోనీషియా రాజకీయపక్షాల వర్ధతుల పునర్నిర్మాణం అనంతరం సుకర్నో ఇతరప్రధాన పక్షాల సమావేశాలకు హాజరుకావడం లేదు. నేడు అకస్మాత్తుగా కమ్యూనిస్టుపార్టి మహాసభకు హాజరయి జాతీయోద్యమంలో ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టి ప్రియోజనకర పాత్రని నిర్వహించినట్లు పేర్కొన్నారు. పంచశీల ఆధారంగా ప్రస్తుత విప్లవం విషయంలో అదిపరిశుద్ధత్వాన్ని బలపరుస్తున్నందున దాని బలం పెరుగుతున్నదన్నారు.

శాసన విజయానికి ప్రజాసహకారావశ్యకత

వరకట్నరహిత సంస్కరణ, వివాహంలో శ్రీమతిఎల్లాప్రగడ సీతాకుమారి అభిభాషణ

హైదరాబాద్, ఏప్రిల్ 30

నిన్న చిక్కడ్‌పల్లిలో జరిగిన వరకట్న రహిత ఆదర్శ వివాహ సందర్భమున ఉపన్యసిస్తూ ప్రజా సహకారము అమోఘమూ ఉంటేనే కాని ఏ దురాచారముమా శాసన సహకారముతో రూపుమాపలేమని ఆంధ్రప్రదేశ్ స్నేహలతా వరకట్న నిషేధ సంఘాధ్యక్షురాలు శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి వ్యక్తం చేశారు. మనలో రామరామ అదురాచారము పేరిమను, బాంధవ్యాన్ని, సహకారాన్ని ఏ విధముగా మరుగున పరుస్తున్నది వివరిస్తూ వధూవరుల ఆదర్శమును, వరుని త్యాగశీలమును కొనియాడి అభినందించారు.

కులమత రహిత సమాజము కావాలని నినాదాలు పిక్కటిల్లే ఈ రోజులలో కూడ ఇంకా ఎన్నో కులాలలో శాఖలు ఉపశాఖలతో మానవతా వ్యాప్తికి భంగమయ్యే తీరున జరిగే వివాహములను వివరిస్తూ రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ తలగడదీవి శ్రీ రామారావు దంపతులను అభినందిస్తూ మాట్లాడినారు.

నిన్న సాయంత్రం శ్రీ యస్-లక్ష్మణరావుకు రాజ్యలక్ష్మికి వరకట్న రహిత వివాహమే కాక శాఖా భేదములను సయితమూ విస్మరించిన ఆదర్శ వివాహం చిక్కడ్‌పల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో జరిపించబడినది.

తదనంతరము శ్రీ కె-వి-యస్-సూర్యనారాయణ రాజు వరకట్న నిషేధ సంఘము తరపున అభినందన పత్రమును చదివి వినిపించారు. పెక్కు సంస్కరణాభిలాషా పరులు ఈ ఆదర్శ వివాహమునకు హాజరయినారు.

వివాహానంతరము అతిథులందరికి బృందావన్ హోటల్ రూఫ్‌గార్డెన్స్‌లో విందు జరిగింది.

జాన్‌స్టన్ దీవిలో హైడ్రోజన్ బాంబు పరీక్ష

జూన్ లేక జులైలో యు. ఎస్. తలపెట్టగలదట

న్యూయార్క్, ఏప్రిల్ 30

పసిఫిక్ సముద్రంలో జాన్‌స్టన్ దీవిలో యునైటెడు స్టేట్సు హైడ్రోజన్ బాంబును పరీక్షించి చూడగలదని ఇది నైన్సు చరిత్రలోనే గొప్ప విశేషమైన సంఘటన అవుతుందని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసింది. ఈ ప్రేలుడు భూమియొక్క అయస్కాంత వలయంలో తాత్కాలిక విచ్ఛిన్నతను కలుగచేస్తుందని బహుశః ఈ ప్రయోగం జూన్ లేక జులైలో జరుగుతుందని ఈ పత్రిక అంచనా వేస్తున్నది. ఈ ప్రయోగంవల్ల మానవాళికి నష్టకరమైన ఎట్టి దుష్ఫలితాలు కలుగబోవు.

హైదరాబాద్-విజయవాడ

రేడియో స్టేషన్ల సంయుక్త కార్యక్రమ సలహా సంఘ సభ్యులుగా యీ పదుగురూ తిరిగి నియమింపబడ్డారు: హేమలతా ఆనందరావు, వై. సీతాకుమారి, ప్రొ॥ పేర్వాణి. అబ్బూరి రామకృష్ణరావు, దివాకర కృష్ణ కేల్కర్. పప్పూరు రామాచార్లు, పి. రామస్వామి నాయుడు, విశ్వనాథ సత్యనారాయణ.

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ భార్యా సమేతంగా నిన్నంది వెంటరాగా ఏప్రిల్ 30న బయలుదేరి హార్న్‌స్లే కొండలకు వెళ్ళారు.

నాగ ప్రాంతంలోని ఖనిజ సంపద

అన్వేషించడానికి నిపుణుల బృందాన్ని ఆహ్వానింప నిర్ణయం

కోహిమా, ఏప్రిల్ 30

నాగప్రాంతంలో ఇంధన తైలము మరియు ఖనిజ సంపదను వెలికితీసే అవకాశాల పరిశీలించడానికి నాగాలాండ్ ప్రభుత్వం నిపుణుల బృందాలను ఆహ్వానించడానికి ఉద్దేశిస్తున్నది- నాగాలాండు ప్రభుత్వంలో పరిశ్రమల విభాగ సభ్యుడగు జాసాకీ యీసమాచారాన్ని వెల్లడి చేశాడు. నాగప్రాంతంలో ఖనిజసంపద భారాలా ఉన్నదనిదానిని వెలికితీయవలసి ఉన్నదని చెప్పారు. ఈ ప్రాంతంలో కాగితము మరియు ప్లయ్‌వుడ్ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నిపుణుల ఆహ్వానించగలదని వీరు తెలిపారు.

జాతీయ సహకార అభివృద్ధికార్పొరేషన్

లోకసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ నిర్మాణానికై నేడు లోకసభలో ఒక బిల్లు ప్రతిపాదింపబడింది.

ఈ కార్పొరేషన్ జాతీయ సహకార అభివృద్ధి మరియు గిడ్డంగుల బోర్డు యొక్క కొన్ని పనుల నిర్వహించడానికై ఏర్పరచబడుతున్నది. ఇది సమాజాభివృద్ధి సహకార శాఖ మంత్రి మరియు ఆహార వ్యవసాయ మంత్రి కంట్రోలు క్రిందికిరాగలదు.

"స్నేహలత" సంఘ కార్యాలయ ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 30

సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టంకింద రిజిష్టరు కాబడిన ప్రియమిత్ర సంఘం "స్నేహలత" కార్యకర్తల పరిచయ సమావేశముతోబాటు సంఘ కార్యాలయ ప్రారంభోత్సవం నిన్న సాయంకాలము జరిగినది.

వచ్చిన అతిథులను సంఘ ప్రధాన నిర్వాహకులు శ్రీ పి. వి. కె. రాజు పరిచయం చేశారు. శ్రీ పి. నాగశేషయ్య (కార్యదర్శి) శ్రీ వి యస్. రాజగోపాలాచారి (సంయుక్త కార్యదర్శి) సంఘస్థాపన గురించి ఉపన్యసించారు.

శ్రీ గోరాశాస్త్రి, శ్రీత్రిపురనేని గోపీచంద్, శ్రీ న్యాపతి రాఘవరావు, శ్రీ పోతుకూచి సాంబశివరావు, శ్రీ కె. శాకారావు మున్నగువారు సమావేశమునకు హాజరైసంఘపురోభివృద్ధిని కాంక్షిస్తూ తమ సలహాలను యిచ్చారు.

అల్పాహార విందు జరిగినది.

అల్వాల్‌లో మంత్రులకు సన్మానము

హైదరాబాదు, ఏప్రిల్ 30

చారిత్రాత్మకమైన హైదరాబాదు నగరానికి ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంగా రూపొందే అవకాశం లభించిందని అంతేకాకుండా యితర రాష్ట్రాల రాజధాని నగరాలతో పోల్చిచూస్తే యీ నగరం నిర్మాణ కార్యక్రమాల నిర్వహణలో ప్రముఖ స్థానం వహించినదని రాష్ట్రముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి నిన్న అల్వాల్‌లో జరిగిన సన్మానసభలోఅన్నారు. కాంగ్రెసుసంస్థ ఆశించిన సామ్యవాద వ్యవస్థను నెలకొల్పుటకై దేశంలో కృషిసాగుతోందన్నారాయన. అల్వాలులో నిన్న రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, లఘు పరిశ్రమల మంత్రి డా॥ యం. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రభృతులకు ఘనసన్మానము జరిగింది.

అతిథులిద్దరిని కాంగ్రెసు సేవాదళ స్వచ్ఛంద సేవకుల నాయకత్వాన కారులో ఊరేగిస్తూ సన్మానసభాస్థలికి తీసుకువచ్చారు. వేదికపై ఆశీనులైన వారిలో మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, పబ్లిక్ వర్క్సుశాఖ మాజీమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు, హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ కె. వాసుదేవరావు ప్రభృతులు కలరు. సభకు 10 వేలమంది ప్రజలు హాజరైనారు. ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో మూడవ జనరల్ ఎన్నికల ఫలితాలను సమీక్షించి పంచాయతీరాజ్ లక్ష్యాలను ప్రభుత్వం ప్రజలకుచేసిన మేలును అమలు జరిపిన అభివృద్ధి పథకాలను సాధించిన ప్రగతిని వివరించారు.

అల్వాల్ మండల కాంగ్రెసుకమిటీ, స్థానిక మున్సిపల్ కమిటీ తదితర ప్రజాసంస్థలు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, లఘు పరిశ్రమల మంత్రి డా॥ యం. ఎస్. లక్ష్మీనరసయ్యకు సన్మాన పత్రాలు సమర్పించాయి. శ్రీ ఎస్ కాలరాజ్‌గౌడ్ ముఖ్య అతిథులకు విందుచేశారు.

శ్రీశైలం- పోచంపాడు ప్రాజెక్టులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టుల గూర్చి ప్లానింగ్ కమిషన్ సలహాకమిటి సాంకేతికంగా ఆమోదాన్ని తెలిపిన పిదపనే కేంద్రం వానిని ఆమోదించే ప్రశ్న ఉత్పన్నమవుతుందని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీం నేడు లోకసభలో శ్రీ మధుసూదన రావు వేసిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అవకతవకలు

క్రమశిక్షణారాహిత్యపు కేసుల పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

గత జనరల్ ఎన్నికలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ వాదులు కొందరు క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరించడంపై ఇక్కడ మధ్యప్రదేశ్ ఎం.పిలతో తాము సంప్రదించామని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు తెలిపారు.

కాంగ్రెస్ హైకమాండ్ మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అవకతవకల గూర్చి విచారించడానికి ఏడుగురు సభ్యులతో ఒకక్రమశిక్షణ కమిటీని వేసింది. ఆ కమిటీలో డాక్టర్ రామకృష్ణారావు గారు కలరు. వీరు త్వరలోనే ఈ సందర్భంగా భోపాల్ వెళ్ళుతారు. రేపు వీరు హైదరాబాదు వెళ్ళుతున్నారు.

(మొదటపేజీ తరువాయి)

సంపాదకుడు అబ్దుల్‌ఖాన్ దేశంలోని పన్నెండు దేశభాషా పత్రికల సమస్యలనుగురించి అధ్యయనంచేయుటకుగా ఎ.ఐ.ఎన్.ఇ.పి.ని కోరారు. హైదరాబాద్ పత్రికలు ఇతర ప్రాంతాల పత్రికలకేమీ తీసిపోకుండానే కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాయనీ ఇక్కడ వర్కింగ్ జర్నలిస్టులకు మేనేజ్‌మెంట్లకు మధ్య ఏమీ వైరుధ్య వాతావరణం లేదనీ ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు శ్రీ సి. కె. భట్టాచార్య ప్రసంగిస్తూ ప్రెస్ కమిషన్ దేశభాషా పత్రికల సమస్యల్ని పరిశీలించాల్సిన అవసరాన్ని గుర్తించిందనీ వార్తాపత్రిక నిర్వహణలో రాజకీయ ప్రముఖులు జోక్యం కలిగించుకోడాన్ని ప్రెస్ అడ్వయిజరీ కమిటీలు నిరోధించాలనీ అన్నారు. శ్రీమతి సరోజినీదేవి, శ్రీ టంగుటూరి ప్రకాశం, పి. టి. చింతామణులకు ఆయన జోహార్లర్పించారు. త్వరలోనే హైదరాబాద్ పత్రికలు కూడా సంపూర్ణంగా యితర ప్రాంతాల పత్రికలస్థాయికి పెంపొందగలవని శ్రీ భట్టాచార్య ఆశించారు.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీస్

దిగువ సూచించిన పనులకు పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాత కంపెనీలనుండి దిగువ సంతకము చేసిన వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు	అంచనా ఖరీదు	(పనియొక్క అంచనా ఖరీదులో 1 శాతం) డిపాజిట్	టెండర్ ఫారం ఖరీదు	పూర్తిచేయవలసిన గడువు
రామగుండం వద్ద క్రాస్ డ్రెయినేజ్ పనులతో సహా శాలనీ రోడ్లు.	రు. 6,27,500	రు. 6,275	రు. 10	టెండర్ అంగీకరించిన పుటి నుండి 18 మాసములు.

(1) టెండర్లు 28-5-62 సా॥ 5-0 గం॥ వరకు స్వీకరించబడును.
(2) టెండర్లు 1-6-62 సా॥ 4-0 గం॥ తెరువబడును.
(3) క్వాంటిటీల షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులతో టెండరు ఫారములను పే మాస్టర్ కార్యాలయం, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ P. O. లేక సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ "మెహర్ మంజిల్" ఖైరతాబాద్ P. O. హైదరాబాద్ (ఆం. ప్ర) మరియు ఏజంట్ కాండూర్ డివిజన్ బెల్లంపల్లి కార్యాలయములనుండి 28-5-1962 పైన పేర్కొనబడిన పైకము చెల్లించి ఆఫీసు పనివేళలలో ఉదయం 8 నుండి సా॥ 4-0 గం॥ మధ్యన పొందవచ్చును.
(4) కోరబడిన డిపాజిట్ పైకం పే మాస్టర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ లేక ఏజంట్ కాండూర్ డివిజన్ బెల్లంపల్లి కార్యాలయములలో నగదు లేక గవర్నమెంటు సెక్యూరిటీలలో చెల్లించి రసీదును టెండర్ వెంట జతపరుచవలెను. లేనట్టి టెండర్లు చెల్లవేరవు.
(5) గెలుపొందిన టెండరుదార్లు అగ్రిమెంటు పాండుపై సంతకము చేయు సమయంలో అంచనా ఖరీదులో 1 శాతం అదనపు డిపాజిట్ చెల్లించవలెను.
(6) ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారం పని నిర్వహించవలెను.
(7) ఏ కారణముచూపక ఏ టెండరయిన పూర్తిగా కాని లేక కొంత భాగంకాని లేక అన్ని టెండర్లు అంగీకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కు కలిగియున్నారు.

జనరల్ మేనేజర్
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
కొత్తగూడెం కాలరీస్ P. O. (ఆం. ప్ర)

జాబితాను గమనించి నచ్చిన వాటిని కొనుక్కోండి

దిగువ నుదహరించిన గృహములు అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. ఎవ్వరికి కమీషన్ చెల్లించనవసరంలేదు. మా ఇంజనీర్ చే అస్తి విలువ నిర్ణయించబడినది బేరముచేసే అవకాశములేదు. ఈ అస్తులు ఏ విధమైన పేచీలు లేకుండా వున్నవి.

క్రమ సంఖ్య	జిల్లా	స్థలం	కొలతలు	గజాలు	రోడ్డు	ఇంటి నెంబరు	అడ్వాన్సు	ధర	పూర్తి వివరము
(1)	ఇల్లు	బంజారాహిల్స్	700	4600	కె.ఎ.ఇ. ఆర్. ఆర్.సి.	15	35,000/-	200/-	7	ఖాళీగా వున్నది.
(2)	,,	అసిఫ్‌నగర్	505	2500	ఆర్. ఆర్. సి.	4	30,000/-	200/-	7.5	,,
(3)	,,	,,	600	2500	,,	3	35,000/-	200/-	7	,,
(4)	,,	ఖైరతాబాద్	200	4000	ఎమ్. టి. అండ్ కె. ఎ.	25	45,000/-	300/-	8	,,
(5)	,,	కాచిగూడ	300	1600	సి. అండ్ టి.	20	15,000/-	80/-	6	కిరాయ దస్తావేజు మార్పు.
(6)	బంగ్లా	బేగంపేట	4000	18000	ఎమ్. టి, కె. ఎ.	25	1,25,000/-	1200/-	9	అధునాతన సౌకర్యములతో ఖాళీగా వున్నది.
(7)	ఇల్లు	సల్జిగుండి	1200	2500	ఎమ్. టి.	10	15,000/-	100/-	8	ఖాళీగా వున్నది.
(8)	బంగ్లా & స్థలం	పంజాగుట్ట	4 ఎకరములు	2500	ఎమ్. టి.	20	60,000/-	—	—	2 బావులు, పండ్ల చెట్లు.

ప్లాట్లు

(1)	ప్లాట్లు	ముషీరాబాద్	306 311	చ. గ.	రు. 20/-
(2)	,,	సోమాజిగూడ	900	,,	రు. 20/-
(3)	,,	,,	1000	,,	రు. 15/-

పెద్ద విస్తీర్ణము గలవి

(1)	పెద విస్తీర్ణము	కూకట్‌పల్లి	700 ఎకరములు	ఎకరం ధర రు. 2000/-
(2)	,,	నరూర్‌నగర్	5 ఎకరములు	,, ,, 3000/-
(3)	,,	లంగర్ హౌజ్	7 ఎకరములు	,, ,, 5000/-

తనిఖీ వేళలు: శుక్రవారములు తప్ప మిగతా రోజులు సా॥ 5-00 నుండి 7 గంటలు: ఆదివారములు ఉ॥ 10-30 నుండి సా॥ 5-0 గం.

స్వయంగా సంప్రదించండి:
సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్.

Bahar.

4-5-62 శుక్రవారం 12-30 కు విడుదల

మహత్తర సాహసకృత్యములు గల అసమాన చిత్రం

ఫిలిమ్ ఫాన్‌టెన్ సమర్పించు

బర్మారోడ్

తా: కుమ్ కుమ్, మోతిసాగర్, విజయచౌదరి.

సంగీతం: చిత్రగుప్త
సంభాషణలు: మజూర్
దర్శకత్వం: తారాహరీష్

ప్యాలెస్ హైదరాబాద్
అలంకార్ సికింద్రాబాద్

—మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A. P.